



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 17 జూలై 2025 పేజీలు 13


## ఈ నిర్మాణాలకు పర్మిషన్లు అక్కరలేదా సార్...

▶▶ పెద్దలకు షరతులు వర్తించవా... ▶▶ చిన్న చిన్న నిర్మాణాలు కూలుస్తారు మరి వీటి సంగతేంటి..




మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 16)॰ మణికొండ మున్సిపల్‌లోని నిబంధనలను తుంగలో తొక్కి సర్వే నెంబర్ 181లో రెండు ఎకరాల పై చిలుకు ఉన్న భూములలో భారీ ఎత్తున ఫంక్షన్‌హాల్ కోసం ఎటువంటి అనుమతులు తీసుకొకుండా నిర్మాణాలు చేస్తూ, అల్కాపూరి టౌన్‌షిప్ రోడ్డు నెంబర్10లో జీరో పర్మిషన్‌తో భారీ నిర్మాణాలు చేస్తున్నా మున్సిపల్ కమిషనర్ నోరు మెదపడం లేదు. దీంతో పక్కనే ఉన్న బిగోనియా అపార్ట్‌మెంట్ వాసులు గొగ్గొలు పెడుతున్నా మున్సిపల్ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. గతంలో 100 గజాల స్థలంలో ఎంప్లాయిస్ కాలనీలో నిర్మాణం చేస్తుంటే మహిళా అని చూడకుండా సెట్‌బ్యాక్ లేదూ అంటూ కూల్చివేశారు అధికారులు. మిగతా 2లో

## బీసీ, ఎస్సీ, ఎస్టీలు పార్టీల అధ్యక్ష పదవికి అర్హులు కారా..?

- పలువురు బిసి ఎస్సీ ఎస్టీల నాయకుల డిమాండ్

మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై16) రాష్ట్రంలోనే బీసిల జనాభా అధికంగా ఉందనీ తెలంగాణా రాష్ట్ర ప్రభూత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించింది.ఏమండలంలో చూసిన బిసిల జనాభా అధికంగానే ఉంది కాని పార్టీ అధ్యక్ష పదవులు మాత్రం అగ్రవర్ణాలకు కెటాయించడంపై మిగతా 3లో

### విద్యార్థులు బాగా చదువుకొని

## ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 16)॰ విద్యార్థులు బాగా చదువు కొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం దోమ మండలలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని, మరియు కెజిబివి బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిగతా 3లో

## ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దేందుకు వనమహోత్సవం

–చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 16) ॰ తెలంగాణను ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌కాలనీలో, మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా పచ్చదానాన్ని పెంచి ఆకుపచ్చ తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మిగతా 2లో

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- రైతులకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ సదస్సు దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ - కుల్కచర్ల మండలంలో ఆకస్మిక తనిఖీ



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 16):** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను, డార్మెంటరీని, వాష్ రూము లను, వంట గదులను పరిశీలించి బియ్యం నాణ్యతను పరిశీలించారు. మిగతా 3లో

## తాగునీటికి తప్పని తిప్పలు

▶▶ ఆరుట్ల పీహెచ్‌సీలో నీటి ఎద్దటి

▶▶ తాగే నీటిని బయటి నుంచి తెచ్చుకోవాల్సిందే..?




2 లో

# ఈ నిర్మాణాలకు పర్మిషన్లు అక్కరలేదా సార్...






**మొదటిపేజీ తరువాయి...** ఆ మహిళా మున్సిపల్ ఆఫీసులో బోరున విలపించిన కనికరించని అధికారులు ఇంత పెద్ద ఎత్తున్న 2 ఎకరాలలో ఎలాంటి అనుమతులు తీసుకొకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణాలు చేస్తున్నా మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే అనుమతులు లేకున్నా కూడా భారీగా సెల్లార్లు వేస్తూ ఇష్టానురీతిగా బిల్డింగ్ నిర్మాణాలు చేస్తున్నారు. హాల్కాపూరి టౌన్‌షిప్, కుందన్‌నగర్, ఫ్రెండ్స్ కాలనీ, తిరుమల హిల్స్, పాషా కాలనీ, బయోదు కాలనీ, వెంకటేశ్వర కాలనీలతో పాటు పలు కాలనీలలో జిప్లస్ 4 పర్మిషన్ తీసుకొని 6,8 ఫ్లోర్లులు నిర్మాణాలు చేస్తున్నారని, చిన్న చిన్న నిర్మాణాలు ఒక ఫ్లోర్ ఎక్కువ కడి తే విరుచుకపడే మున్సిపల్ అధికారులు పెద్ద ఎత్తున్న నిర్మాణాలు చేస్తుంటే వాటి జోలికి ఎందుకు పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్స్‌కి వత్తాసు పలకడం మానేసి ప్రభుత్వ ఆదాయానికి గండి లేకుండా చూడాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ని వివరణ కోరగా.. అల్కాపూరి టౌన్‌షిప్ రోడ్డు 10లో బిగోనియా అపార్ట్‌మెంట్ పక్కన ఉన్న ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తుంది వాస్తవమేనని, అనుమతులు లేకుండా కడుతున్నారని మా దృష్టికి వచ్చిందని, నోటీసులు జారీ చేసిన తరువాత కూల్చివేతలు చేపడుతామని అన్నారు. అదేవిధంగా ఎవరైనా ఇంకా అక్రమక ట్టడాలు నిర్మిస్తే ఎలాంటి వారిపైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు.

# మీడియాపై దాడి సమంజసం కాదు

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా నాయకులు
- జర్నలిస్ట్ ఖాజా పాషాను కలిసిన నాయకులు, స్థానిక జర్నలిస్టులు
- కారుపై దాడి ఘటనపై తీవ్ర ఆందోళనకారణమని వ్యాఖ్య
- అరాచక శక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్



షాద్ నగర్, మేజర్ న్యూస్ (జూలై 16) : సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషా వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటన విషయంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రంగారెడ్డి జిల్లా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీలో ఖాజా పాషా స్వగృహానికి రంగారెడ్డి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వార్త జిల్లా బ్యూరో ఇంచార్జీ రఘుపతి, సూర్య జిల్లా బ్యూరో ఇంచార్జి గణేష్, నవతెలంగాణ బ్యూరో ఇంచార్జి సైదులు స్థానిక జర్నలిస్టులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులపై రోజురోజుకు అధికమవుతున్న దాడులు, దౌర్జన్యాలు నశించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ విజయ్ కుమార్ తో ఫోన్లో మాట్లాడారు. ఇలాంటి ఆకృత్యాలకు చెక్ పెట్టాలని, ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఫోన్ లో సీఐని కోరారు. సీఐ త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక మీడియాతో మాట్లాడుతూ... అర్ధ రాత్రి ఇంటి వద్దనున్న వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టిడబ్లుజేఎఫ్ యూనియన్ పరంగా కూడా బాధిత జర్నలిస్టుకు మద్దతు అన్ని విధాలా ఉంటుందని తెలిపారు. ఫెడరేషన్ జిల్లా నాయకుల రాకతో స్థానిక జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఫెడరేషన్ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, నరేష్, రాకేష్ సాయినాథ్ రెడ్డి, బైరమోని మహేష్, బూర్గుల రమేష్, కృష్ణ, జగన్, భాస్కర్, రవి తేజ, నరేందర్ తదితరులు ఉన్నారు. నిధితులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి జర్నలిస్ట్ వాహనంపై అర్థరాత్రి దాడి చేసిన నిందితులను పోలీసులు వెంటనే గురించి కఠినంగా శిక్షించాలని పట్టణ సీనియర్ నాయకులు నాగిళ్ళ గోపాల్ గుప్తా, పటోళ్ల వెంకటేశ్వర రెడ్డిలు డిమాండ్ చేశారు.



## జన్వాడ జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో సుశీందర్ రావు



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 16) విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అన్నారు. బుధవారం రోజున జన్వాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారని తెలుసుకున్నారు. పాఠశాలకు ఉపాధ్యాయులు సమయపాలన ప్రకారం రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. గతంలో జన్వాడ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిందని, వచ్చే సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత పెంచడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అన్నారు. విద్యార్థులతో కలిసి మైదానంలో కాసేపు వాలీబాల్ ఆడారు. గతంలో పి ఎం శ్రీ నిధులు, వాటిని దేనికి ఉపయోగించారు వివరాలు ఇవ్వాలని ఎంఈఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దేందుకు వనమహోత్సవం

**మొదటిపేజీ తరువాయి...** వర్షాలు సమృద్ధిగా కురువాలంటే మొక్కలు నాటాలని సూచించారు. భవిష్యత్తుతరాలకు మంచి వాతావరణం, స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే మొక్కలు నాటాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేట్ కార్యాలయాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు శైలజాఆగిరెడ్డి, దావల్గారి గోపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, గుండాల రాములు, ముడిమ్యాల సొసైటి ఉపాధ్యక్షులు ఎర్ర మల్లేష్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు నరేందర్‌గౌడ్, నర్సింలు, మున్సిపల్ సిబ్బంది రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# తాగునీటికి తప్పని తిప్పలు

మంచాల, మేజర్ న్యూస్ (జులై 16) : ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతి రోజూ వైద్యం కోసం ఎంతోమంది వస్తూ ఉంటారు. ఇక్కడ తాగునీరు కావాలంటే బయట నుంచి వాటర్ బాటిల్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి మండలంలోని ఆరుట్ల పీహెచ్‌సీలో చోటు చేసుకుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆరుట్ల గ్రామంతో పాటు, పిసి తండా , చెన్నారెడ్డి గూడ, బండలేమూర్, అజ్జినా తండా, రంగాపూర్, దాద్‌పల్లి, వెంకటేశ్వర తండా , చీదేడ్, జలాల్‌మియాపల్లె, ఎల్లమ్మ తండా, బోడకొండ, లోయపల్లి, బుగ్గ తండా, తదితర గ్రామాల నుండి ప్రతి రోజు రోగులు, గర్భిణులు ఆసుపత్రికి వస్తుంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పీహెచ్‌సీకి వచ్చిన రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చేటప్పుడు ఇంటి దగ్గర నుంచి వాటర్ బాటిళ్లు తెచ్చుకోవాలి, లేదంటే బయట ఏదైనా షాప్‌లో కొనుక్కొని నీటిని తాగాల్సిన పరిస్థితి ఇక్కడ ఉందని ఆసుపత్రికి వచ్చే రోగులు వాపోతున్నారు. గత 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ సామార్థ్యం చిన్నది కావడంతో, ప్రస్తుతం ఇప్పుడు నీటిలో వచ్చే ఫ్లోరైడ్‌ను ఫిల్టర్ చేయలేక పోతుందని చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పీహెచ్‌సీలో తాగునీటి సౌకర్యం కల్పించాలని రోగులు కోరుతున్నారు.

# జర్నలిస్టులపై దాడి సిగ్గుచేటు

-రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్.

-నిజాలు నిర్భయంగా వ్రాస్తే జుర్ణలిస్టుల వాహనాలపై దాడులా?





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:15): షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ( కే పి) కాజా పాషా నిజాలను వెలుగులోకి తెచ్చిన వ్యక్తి వాహనంపై రాళ్లతో వేస్తారా అని రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ విమర్శించారు. జర్నలిస్టు కే పి వాహనంపై దాడిచేయడం సిగ్గుచేటని ఆకాష్ నాయక్ అన్నారు. గత వారం రోజుల క్రితం మహా న్యూస్ పై, కీవ్ న్యూస్, అది మరువకముందే ఇప్పుడు కే పి సీనియర్ జర్నలిస్ట్ వాహనం మీద దాడులా ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రతి దాడులు చేస్తామని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. ఈ దాడి చేసిన వారిపై స్థానిక పోలీస్ లు తగుచరియలు తీసుకోవాలని ఆయన కోరారు.

## నార్సింగి గ్రామ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్న్యూస్ (న్యూస్ 16)నార్సింగి గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ కే. ఉషారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్సింగి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని . వర్షాలు బాగా కురవాలని సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ప్రజలంతా ఎల్లవేళలా సంతోషంతో ఉండాలని . నార్సింగి గ్రామదేవతలైన లక్ష్మమ్మ పోచమ్మ తల్లుల కు ప్రత్యేక పూజలు చేస్తున్నామని వెల్లడించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను వెల్లడించారు.

సూర్య
www.suryaa.com



# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

మొదటిపేజీ తరువాయి...
తాజా కూరగాయలు వాడాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులకు అదేచించారు. తరగతి గదులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి చదివించారు. విద్యార్థులతో మాట్లాడుతూ... అన్ని సౌకర్యాలు ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమస్యలున్నాయా, బుక్స్, యూనిఫార్మ్స్ వచ్చాయా అని విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక ఇంగ్లీష్ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువే మార్గదర్శకంగా తీసుకోవాలని, విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటేనే తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు, భవిష్యత్ బాగుంటుందని ఈ సందర్భంగా అన్నారు. విద్యార్థులకు చదువు విషయంలో ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని, విద్యార్థుల చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**రెవెన్యూ దరఖాస్తుల పరిశీలన**

మండలంలో ఆకస్మిక పర్యటన చేసిన కలెక్టర్ బుధవారం, కుల్కచెర్ల తహసీల్దార్ కార్యాలయంను సందర్శించారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తు లను ఆన్ లైన్‌లో తనిఖీ చేసి సక్సెషన్, మ్యూటియేషన్, డి ఎస్ పెండింగ్ ఎన్ని పూర్తి చేశారని, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు టార్గెట్ ప్రకారం దరఖాస్తు లను పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సుందర్ రాజన్, రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి


వాష్ రూములను, వంట, గదులను పరిశీలించి బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



కేజీబివి పాఠశాలలోవిద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను, డార్మెంటరీని, వాష్ రూము లను, వంట గదులను పరిశీలించి బియ్యం నాణ్య తను పరిశీలించారు. తాజా కూరగాయలు వాడాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులకు అదేచించారు. 10వ తరగతి చదువుచున్న విద్యార్థినిలతో మాట్లాడుతూ ఈ సంవత్సరం బాగా చదివి వంద శాతం మార్కులు సాదించాలని సూచించారు. మీకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమస్యలున్నాయా, బుక్స్, యూనిఫార్మ్స్ వచ్చాయా, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా,విద్యార్థుల తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. వంట సామాగ్రి వచ్చిందా, మెనూ ప్రకారము భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ప్రభుత్వ బాలుర వసతి గృహమును తనిఖీ చేసి , మెనూ చార్టు ను పరిశీలించి, కొత్త మెనూ ప్రకారము పిల్లలకు భోజనం పెట్టాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి వార్డెన్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్, తహసీల్దార్ గోవిందమ్మ, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి గ్యామ,వార్డెన్ గీత, ప్రవీణ్ కుమార్ రెడ్డి నాయబ్ తహసీల్దార్ నర్సింలు, సిబ్బంది సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైనబోజనం అందించాలి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 16):** విద్యార్థులకు నాణ్యమైనబోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం కేజీబీవీ మర్పల్లి పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సంవత్సరం బాగా చదివి వంద శాతం మార్కులు సాదించాలని సూచించారు. మీకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఏవైనా సమస్యలున్నాయా, బుక్స్, యూనిఫార్మ్స్ వచ్చాయా, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, విద్యార్థుల తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిని , స్టోర్ రూమ్ ను పరిశీలించారు. వంట సామాగ్రి వచ్చిందా , మెనూ ప్రకారము భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. వారితో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శి శ్రీ నరసింహారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బాలేశ్వర్ గుప్తాను సన్మానించిన బీజేపీ పార్టీ నేతలు...


గుప్తాకు సన్మానం చేస్తున్న దృశ్యం.

తాండూరు ,మేజర్ న్యూస్ (జూలై 16):
బీజేపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఎలక్షన్ కన్వీనర్ గా నియామకం ఐన బాలేశ్వర్ గుప్తా ను బుధవారం నాడు తాండూరు లో ఆ పార్టీ కి చెందిన పలువురు నేతలు ఘనంగా సన్మానం చేశారు.బాలేశ్వర్ గుప్తా అంచాలంచెలుగా ఎదుగుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ జిల్లా ఎలక్షన్ కన్వీనర్ గా నియామకం కావడం అభినందనీయం అని పలువురు నేతలు కొనియాడారు.

గుప్తా ను అభినందించిన వారిలో బీజేపీ పార్టీ సీనియర్ నేతలు బాలి శివకుమార్, పటేల్ విజయ్ కుమార్, సుదర్శన్ గౌడ్, జూంటి పల్లీ వెంకట్, సాయి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీలు పార్టీల అధ్యక్ష పదవికి అర్హులు కారా..?

మొదటిపేజీ తరువాయి... కొందరు బిసీ నాయకులు మేము అధ్యక్షపదవికి అర్హులము కాదా అని,బీసీలు,దళితులు పేరోంటున్నారు. నియేజకవర్గంలోని ఏ మండలంలో చూసిన బీసిలు,దళితుల జనాభా అధికంగానే ఉంది, ఓట్లు మావి సీట్లు మీవా అంటూ కొందరు, బీసి నాయకులు,దళిత నాయకులు ఆవేధన వ్యక్తం చేస్తూన్నారు. ప్రత్యేకించి బిసి నాయకులతో సమావేశాలు నిర్వసించడం కాని వారిని శాసించేది మాత్రం అగ్రవర్ణాలా అని కొందరు బీసి నాయకులు ఆవేధన వ్యక్తం చేస్తూన్నారు.మేము మండల అధ్యక్ష పదవికి అర్హులము కాదా? అని కొందరు బిసి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తూన్నారు.మర్పల్లి మండలంలో ప్రధాన పార్టీలైనా బిఆర్‌యస్, బాజాపా పార్టీల అధ్యక్ష పదవులు రెడ్డి వర్గానికి కెటాయించారు,ఇక ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రం బిసి వర్గానికి కెటాయించింది .మర్పల్లి మండలంలో అధిక శాతం బీసిలు, దళితులున్న రెడ్డి వార్గానికిఅటు బిఆర్‌యస్,ఇటు భాజాపాలు అధ్యక్ష పదవులు కట్ట బెట్టడంపై బిసిలు,దళితులు పెదవివిరుస్తూన్నారు.మర్పల్లి మండలంఓ బిఆర్‌యస్ పార్టీ మాత్రం గత 10 సంవత్సరాలుగా రెడ్డి వర్గానికి అధ్యక్ష పదవి కెటాయించడం పై పలువురు బీసీలు,దళితుల కొంత అసహనానికి గురవుతున్నారు. అధికశాతం ఉన్న మేము అంటే బీసిలు, దళితు,10శాతం లేని వారు శాసిస్తుంటే మేము కింద కూర్చుని చప్పట్లు కొట్టాలా? అని కొందరుబీసి, దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు. పదవులు చార్చని ఎడల స్థానకఎన్నికలలో మా సత్తా చాటుతామనీ కొందరు నాయకులు వ్యక్తం చేస్తూన్నారు.

## గంజాయి చాక్ లెట్స్ స్వాధీనం...యువకుడు అరెస్ట్



తాండూరు ,మేజర్ న్యూస్ (జూలై 16): తాండూరు పట్టణంలో డ్రగ్స్ కలిపిన చాక్లెట్ల ఆశ్చర్యకరమైన కేసు వెలుగులోకి వచ్చింది.ఇక్కడ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు సాయి నగర్ లోని నంబర్ వన్ స్కూల్ సమీపంలో ఒక వ్యక్తి నుండి 45 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఉత్తరప్రదేశ్ నివాసి వినేష్ నాయక్ గా గుర్తించారు. అతను తన స్నేహితులను కలవడానికి కర్ణాటకలోని సేడం నుండి తాండూర్ కు వచ్చాడని తెలుస్తోంది. అతను మాదకద్రవ్యాలతో కూడిన తినదగిన పదార్థాల అక్రమ పంపిణీలో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుతున్న సొంతింటి కల

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు




**మోమిన్ పెట్ ,మేజర్ న్యూస్( జులై 16):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేద ప్రజలు తన సొంత ఇంటి కలను నిజం చేసుకుంటున్నారు.బుధవారం మండల పరిధిలోని రాళ్లగుడుపల్లి గ్రామం మరియు ఎల్లమ్మ గడ్డ తండా లో గ్రామపంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ....ఎన్నో సంవత్సరాల నుండి సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ అవస్థలు పడుతున్న మాకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.మా పేదరికాన్ని గురించి మాకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.గోవర్ధన్ రెడ్డి, గుట్టమీద భాస్కర్ ,భూమని శ్రీను, భూమిని ప్రభాకర్, గుట్ట మీది తండా ప్రకాష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలాభివృద్ధికి కంకణం కట్టుకుని..పట్టు నిలుపుకుంటున్న "భట్టు"

- మాడ్గుల మండలాభివృద్ధే సంకల్పంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అహర్నిషలు కృషి
- ఎంపిపి, జడ్‌పిటిసి, సర్పంచ్‌లు లేకున్నా కాంగ్రెస్ సీనియర్లు, పార్టీ శ్రేణుల సమన్వయంతో అన్ని తానై వ్యవహరిస్తున్న బికెఆర్‌కు కలిసొచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డిల సహకారం
- ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మాడ్గుల మండలానికి 504 ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలు, తాండాల్లో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు చొరవ,
- రూ.30లక్షలతో మాడ్గుల విజయడైరీ స్థాయి పెంపుతో పాటు రూ. కోటి 20లక్షలతో తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణంకు ప్రత్యేక కృషి,
- వెనుకబడ్డ మాడ్గుల మండలాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అధిక నిధులు రాబట్టేందుకు కాంగ్రెస్ సీనియర్లు, పెద్దల సహకారంతో బికెఆర్ తపన
- పార్టీలు, సంఘాలకు అతీతంగా మండల వ్యాప్తంగా గ్రామాలు, తాండాల్లో ప్రజాభిమానం పొందిన నేతగా బికెఆర్‌కు గుర్తింపు


రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మండల సమస్యలు వివరిస్తున్న కిషన్‌రెడ్డి (ఫైల్)

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 16): ఖద్దర్ చొక్కా, ఖరీదైన కార్లు, ఒంటిపై బంగారు ఆభరణాలతో హంగు ఆర్భాటాలతో రాజకీయాలు సల్పే నాయకులున్నా ఈ రోజుల్లో.. సాదాసీదాగా ఉంటూ సామాన్యుల్లో ఒకరుగా మెలుగుతూ నిస్వార్థనేతగా ఎనలేని ప్రజాభిమానం చురగొంటున్నారు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్‌వాది భట్టు కిషన్‌రెడ్డి. తన తండ్రి పూర్వపు ఆమనగల్లు పంచాయతి సమితి అధ్యక్షులు, మాడ్గుల మాజీ ఎంపిపి దివంగత భట్టు రుక్మారెడ్డి అడుగుజాడల్లో ముందుకు సాగుతూ లక్షలాది రూపాయల సొంతనిధులతో పేదలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటూ అండగా నిలుస్తున్న ఈయన గతంలో కొల్కులపల్లి గ్రామసర్పంచ్‌గా, మాడ్గుల సింగిల్‌విండో చైర్మన్‌గా, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్, కొల్కులపల్లి మండల ప్రాదేశిక సభ్యులుగా పనిచేసి ప్రస్తుతం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా నిత్యం పేదల అభ్యున్నతికి పరితపిస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సీనియర్లు, పార్టీ శ్రేణుల సమన్వయంతో కాంగ్రెస్ విజయానికి కృషిచేసి సఫలీకృతులై మాడ్గుల మండలం కాంగ్రెస్‌కు కంచుకోటగా గుర్తింపు తెచ్చి అటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఇటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలతో పాటు రాష్ట్ర మంత్రుల వద్ద భట్టు కిషన్‌రెడ్డి ప్రత్యేక స్థానం దక్కించుకున్నారు. స్వార్థం లేని రాజకీయాలతో ప్రజాభిమానం చురగొంటున్న భట్టు కిషన్‌రెడ్డికి మండలంలో ఉన్నత పదవి దక్కితే రాబోవు రోజుల్లో ప్రభుత్వం ద్వారా అధిక నిధులు రాబట్టి మాడ్గుల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తారని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.


ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమిపూజలో బికెఆర్ దంపతులు (ఫైల్)

బికెఆర్‌కు కలిసొస్తున్న సిఎం, ఎంపి, ఎమ్మెల్యేల సహకారం

మాడ్గుల మండలాభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా నిధులు రాబట్టడంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవిలతో పాటు రాష్ట్ర మంత్రుల సహకారం కలిసొస్తున్నది. కల్వకుర్తి నియోజకవర్గంలోని మిగతా మండలాల మాట ఎలా వున్నా మాడ్గుల మండలానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మొదటి విడతగా 504 ఇందిరమ్మ ఇండ్లు కిషన్‌రెడ్డి మంజూరుచేయించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో ప్రజాప్రయోజనార్థం హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే కసిరెడ్డి ద్వారా నిధులు సాదించడంలో బికెఆర్ కృషి ఉన్నట్లు తెలిపారు. అంతేగాకుండ మాడ్గుల విజయ పాలశీతలీకరణ కేంద్రంలో 30లక్షల రూపాయలతో స్థాయి పెంపుకు విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డితో కలిసి ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కసిరెడ్డికి, డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌లకు విన్నపించి నిధులు సాధించడం జరిగిందని, అదేవిధంగా శిథిలావస్థకు చేరిన మాడ్గుల తహీసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ఒక కోటి 20లక్షల రూపాయల నిధులతో శంఖుస్థాపన లో కూడ ఆయన ప్రత్యేక చొరవ ఉన్నట్లు కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నారు. ఇవే కాకుండ మారుమూల గిరిజన తాండాలకు సరైన రోడ్డు వసతి లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గిరిజన తాండాలకు బిటిరోడ్లు మంజూరుచేయించడానికి ఆయన శాయశక్తులా కృషిచేస్తున్నట్లు పార్టీ శ్రేణులు వివరించారు.

మండలంలో ఎవరికి ఆపద వచ్చినా.. మొదటగా గుర్తొచ్చే పేరు భట్టు కిషన్‌రెడ్డి

మండలంలోని గ్రామాలు, తాండాలలో ఎవరికి ఆపద వచ్చినా, మరే సమస్య, తగాదా వున్నా మొదటగా గుర్తొచ్చే పేరు భట్టు కిషన్‌రెడ్డి. దశాబ్దాల కాలంగా ప్రజాసేవకు పాటుపడుతూ లక్షలాది రూపాయల సొంత నిధులు, విలువైన భూములను పేదల అభ్యున్నతికి వెచ్చించిన ఈయన ఆపద అని వచ్చిన వారికి అండగా నిలుస్తున్నారు. గతంలో ఎంపిటిసిగా తాను, సర్పంచ్‌గా తన సతీమణి భట్టు అనురాధరెడ్డిలు కొల్కులపల్లి గ్రామాభివృద్ధికి ప్రత్యేక చొరవచూపారు. ఈ దంపతులిద్దరు మండలంలో ఏ గ్రామపంచాయతిలో లేని విధంగా అభివృద్ధి పనులతో పాటు బడి, గుడి నిర్మాణాలు, ప్రజలకు మౌళికవసతుల కల్పనకు పాటుపడ్డారు. గ్రామస్థుల సహకారం, వీరిద్దరి కృషితో కొల్కులపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ నిధులతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి లక్షల రూపాయల వ్యయంతో అధనపు గధులు, విద్యార్థులకు టాయిలెట్లు, పాఠశాల ప్రహరీ, వంటగది, భోజనశాల తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. అటు పేదలకు ఆపద వచ్చినప్పుడు అండగా వుంటూనే ఇటు మండలాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న బికెఆర్ పార్టీలకతీతంగా మండల ప్రజల అభిమానం దక్కించుకుంటున్నారు.


నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి (ఫైల్)

### రిజర్వేషన్ అనుకూలిస్తే జడ్‌పిటిసిగా బరిలో ఉంటా



దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా పట్టి అడ్డంకులు ఎన్ని వచ్చినా అధిగమిస్తూ కాంగ్రెస్ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి శాయ శక్తులా కృషి చేస్తున్నా. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవి, మంత్రుల సహకారంతో మండల కాంగ్రెస్ సీనియర్లు, శ్రేణులతో సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మాడ్గుల మండలా భివృద్ధికి నిధులు మంజూరయ్యేలా చూస్తున్నాం. ప్రజలు, పార్టీ శ్రేణుల అభిష్టం మేరకు రిజర్వే షన్ అనుకూలిస్తే రాబోవు స్థానిక ఎన్నికల్లో మాడ్గుల మండల జడ్‌పిటిసిగా కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థిగా బరిలో ఉంటాను. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలాన్ని సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యం.

# రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని తోకల శ్రీనివాస్ రెడ్డిని కోరిన స్థానికులు





గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 16) బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న బైరగూడ నుండి నార్సింగి కు వెళ్లే ప్రధాన రోడ్డు సమస్య ను పరిష్కరించాలి అని భైరగీగూడ కాలనీ వాసులు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక బిజెపి నాయకులు కాలనీవాసుల తో కలిసి బుధవారం బైరాగిగూడలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి స్థానిక ప్రజలు ఈ రోడ్డు మార్గాన్ని వినియోగించుకుంటున్నారని అన్నారు. రక్షణ శాఖ ఆధీనంలో ఉన్నందున మున్సిపల్ అధికారులు ఈ రోడ్డు మార్గంలో సిసి రోడ్డు వేయలేకపోతున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారానికి చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో చర్చించి కేంద్ర దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు . అనంతరం కేకే నగర్ ఫేస్ 2 , విగ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీ, మధ్యలో ఉన్న 5 ఎకరాలలో ప్రభుత్వ భూమిలో మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న అధికారులు ఆ పనులను నిలిపివేయాలని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులను కోరారు. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలను ఇప్పటికే ప్రభుత్వం చాలా ఇబ్బందులకు గురి చేసిందని వారిని ప్రశాంతంగా జీవించే విధంగా చూడాలి అని తెలిపారు. ఏ ప్రభుత్వాలైన ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు .ఈ కార్యక్రమంలోకార్పొరేషన్ అధ్యక్షుడు కొండె మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం గౌడ్, పిఎస్ మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్ , నిరుడుశేఖర్ ముదిరాజ్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, పవన్ సాయి, అర్జున్, శివ లీల, భాగ్య, ప్రదీప్ గౌడ్, పాల్గొన్నారు.

# బంగారం చోరి కేసును ఛేదించిన పోలీసులు

### అభినందించి రివార్డు అందించిన సీఐ సీతారాం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 16): ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తుల బంగారం చోరి జరిగిన కేసును కందుకూరు పోలీసుల చాకచక్యంతో చేదించారు. బుధవారం సీఐ కె.సీతారాం వారిని అభినందించి నగదు రివార్డు అందించారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జబ్బారుగూడ గ్రామంలో ఈ నెల రెండవ తేది రాత్రి 10 గంటలకు గోల్కొండ లక్ష్మి నుండి ఫిర్యాదు వచ్చిందని, 2 వ తేది ఉదయం కుటుంబ సభ్యులు పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నాలుగు తులాల బంగారం,40 తులాల వెండి కొంత నగదు దొంగిలించార ని ఫిర్యాదు పేర్కొన్నట్లు తెలిపారు. కందుకూరు పోలీసులు కేసు క్రైమ్ నంబర్ 165/2025 యు/ఎస్ 331,305 బీఎన్ఎస్‌గా నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. పెట్రోలింగ్ కానిస్టేబుల్ రమేష్ గ్రామంలో ఉన్నవారితో మాట్లాడగా దర్యాప్తులో భాగంగా ఒక మనిషిపై అనుమానం ఉందని సీఐకి తెలపగా వెంటనే క్రైమ్ కానిస్టేబుల్ పాండురంగారెడ్డి, శేఖర్‌లను పురమాయించి అనుమానం ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించగా వారు చాకచక్యంతో అనుమానం గల వ్యక్తి జబ్బారు గ్రామానికి చెందిన యాచారం బుగ్గయ్య(అలియాస్) బుగ్గరాములును అదుపులో తీసుకుని విచారించ గా నేరం ఒప్పుకుని తానే దొంగతనం చేసానని అంగీకరించినట్లు తెలిపారు. చోరి సొత్తును వెంటనే పోలీసులకు అప్పగించడంతో కోర్టులో డిపాజిట్ చేశారు. సీఐ సీతారాం ఆదేశాలతో పోలీసువారు పోయిన ఆభరణాలను బాధ్యురాలు గోల్కండ లక్ష్మికి అందజేశారు. చాకచక్యంతో వ్యవహరించి కేసును చేదించిన పోలీసులను శాలువాతో సత్కరించి అభినందించారు. విధులలో బాధ్యతగా ఉండి ప్రజలకు సేవ చేయాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న మందకృష్ణ మాదిగ రాక



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 16 ): ఈనెల 21న ఆమనగల్లు పట్టణానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ అవార్డు గ్రహీత,జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కావలి శ్రీశైలం మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికలముందు దివ్యాంగుల పెన్షన్ రూ. 6,000 చేయూత పెన్షన్ రూ. 4,000 పెంచుతామని హామి ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన ఇప్పటివరకు అమలు చేయలేదని ,ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టాక మర్చిపోయారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా పలు డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 13న హైదరాబాద్ లో దివ్యాంగుల మహాగర్జన సభను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సభకు దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని. విహెచ్ పిఎస్, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాలు పిలుపునిచ్చాయి. మహా గర్జన సభ సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఈనెల 21 న పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో వీహెచ్ పిఎస్, ఎమ్మార్పీఎస్, ఎమ్ ఎస్ పి దివ్యాంగులు , ఆసరా పెన్షన్ దారుల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మహాసభను పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరై ప్రసంగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వృదులు, వితంతువులు, దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరై సభనువిజయవంతం చేయాలని కోరారు.

# కీసర మండలంలో మట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవు

- తహశీల్దార్ అశోక్ కుమార్ హెచ్చరిక
- అనుమతుల్లేని తవ్వకాలు చేసిన వారిపై బైండోవర్ కేసులు
- వాహనాల సీజ్ తప్పదు



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 17):**
కీసర మండల పరిధిలో అనుమతులు లేకుండా మట్టిని తవ్వి తరలించే అక్రమ రవాణా కొనసాగుతోందని మండల తహశీల్దార్ యూ. అశోక్ కుమార్ పేర్కొన్నారు. చట్టవిరుద్ధంగా జరిగే ఇటువంటి తవ్వకాలను సహించబోమని, చర్యలు తీసుకోవడంలో ఎలాంటి మొహమాటం ఉండదని ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, స్పష్టం చేశారు. కీసర, భోగారం, అంకిరెడ్డి పల్లి, యాద్గార్‌పల్లి, రాంపల్లి దాయర, తిమ్మాయిపల్లి గ్రామాల్లో రెవెన్యూ భూముల నుంచి అనధికారికంగా మట్టిని తరలిస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఈ తరహా రవాణాలో వినియోగించే లారీలు, జేసీబీలు, ఇటాచి వాహనాలు పట్టుబడితే వెంటనే సీజ్ చేసి, సంబందిత వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మట్టిని తరలించాలంటే తహశీల్దార్ అనుమతి తప్పనిసరి అని ఆయన చెప్పారు.

**వాల్టా చట్టం (– 2002) ప్రకారం:**
– అనుమతులు లేకుండా మట్టి తవ్వడం నేరం.
– భూగర్భ జలాలు, భూమి ఉత్పాదకత పరిరక్షణకు నియంత్రణ అవసరం.
– వ్యవసాయ భూముల్లో తవ్వకాల వల్ల భవిష్యత్తులో భూమి ఉపయోగానికి తగదని ప్రమాదం ఉంటుంది.
– వాహనాల సీజ్, జరిమానాలు, శిక్షలు విధించే అధికారం రెవెన్యూ అధికారులకు ఉంది.

**ప్రజల సహకారం అవసరం: లితహశీల్దార్ విజ్ఞప్తి**
తమ గ్రామాల్లో ఈ తరహా తవ్వకాలు గమనించిన వారు వెంటనే రెవెన్యూ శాఖ లేదా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ యూ. అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

**ఫిర్యాదుల కోసం నేరుగా సంప్రదించాల్సిన నంబర్: 79950 73731**
అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చు."ప్రకృతిని పరిరక్షించడం మనందరి బాధ్యత. చట్టాలను గౌరవించి, సమాజం కోసం చైతన్యవంతంగా ముందడుగు వేయండి," అని తహశీల్దార్ అన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారాని కై పోరాటం

- శాసనమండలిలో ఉపాధ్యాయ గొంతుక తపస్
- తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బహదూర్

**దోమ, మేజర్‌న్యూస్ (జులై 16):**
ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పై నిర్విరామంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పోరాటం చేస్తుందని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బహదూర్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్‌లో భాగంగా బుధవారం దోమ మండలంలోని పలు పాఠశాలలను సందర్శిం చి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బహదూర్ మాట్లాడుతూ...

ఉపాధ్యాయు ల సమస్యలపై శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తూ, విద్యారంగ సమస్యలపై పోరాటం చేయడానికి తపస్ మద్దతుతో గెలిచిన ఇద్దరూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఏవిఎన్ రెడ్డి, మల్క కొమరయ్య కృషి చేస్తున్నారని అన్నారు. విద్యారంగ సమస్యల పై ఎల్లప్పుడు ముందుండి పోరాడే తత్వం తపస్‌కు ఉందని అన్నారు. ఉద్యోగుల సరెండర్ బిల్లులు, డిఏ బకాయిలు బిల్లులను పెండింగ్లో పెట్టి సకాలంలో చెల్లించడం లేదని వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.



అలాగే మధ్యాహ్న భోజన నిర్వహణ సరిగా జరగాలంటే, మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు బిల్లులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని అన్నారు.అనంతరం తపస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ఇందుకు ఉపాధ్యాయుల సభ్యత్వం ద్వారా మద్దతు ఇవ్వాలని, ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతు ందని అందుకు ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తపస్ సభ్యత్వ అభియాన్‌లో దోమ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రామాంజనే యులు, నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంకు... రెండు లక్షల మొక్కలు సిద్ధం

- ఎంపీడీఓ రతన్‌సింగ్
- ఏపీఓ నర్సిములు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 16):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాతంగా తీసుకోనున్న వన మహోత్సవ కార్యక్రమానికి పెద్దేముల్ మండలంలో రెండు లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, ఉపాధి హమి పోగ్రాం అధికారి నర్సిములు తెలియచేశారు. వర్షాలు ప్రారంభం అయిన వెంటనే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో 37 నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచడం జరిగిందన్నారు. 2025– 2026 సంవత్సరంకు పెద్దేముల్ మండలంలో రెండు లక్షల మొక్కలు నాటేందుకు టార్గెట్ ఉందని అధికారులు తెలియచేశారు.ఒక్క నర్సరీకి ప్రభుత్వం సుమారు రూ.70 వేల నుండి రూ.లక్ష వరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు.ఓ నర్సరీల్లో సుమారు నాలుగు వేలకు పైగా మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వన మహోత్సం కార్యక్రమంలో భాగంగా మొక్కలను ఖాళీ ప్రదేశాలైన పాఠశాల, ఆసుపత్రి, ప్రధాన రహదారులు ఇరు వైపులు, కాళీ




పెద్దేముల్ మండలంలో వన మహోత్సవంకు సిద్దంగా ఉన్న మొక్కలు

ప్రదేశాలల్లో మొక్కలు నాటడం జరుగుతుందని ఎంపీడీఓ రతన్‌సింగ్, ఏపీఓ నర్సిములు తెలియచేశారు. మొక్కలు నాటిన తరువాత వాటి సంరక్షనకు ప్రభుత్వం నిధులు మంజురు చేయడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటిన ఆనంతరం గ్రామ పంచాయతి కార్యదర్శులకు అప్పగించడం జరుగుతుందని, వాటి సంరక్షణ వారి ఆదీనంలో చూడవలసి ఉంటుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తప్పకుండా వన మక్షత్సవ కార్యక్రమంలో పాల్గోని , ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కూడ తీసుకోవాలన్నారు.

# అంబేడ్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



ఎన్నికైన అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 16):** కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్, అధ్యక్షుడిగా పకీరప్ప, ఉపాధ్యక్షులుగా శివప్రసాద్, పకీరప్ప, ప్రధాన కార్యదర్శిగా సంగప్ప, సహాయ కార్యదర్శులుగా అబ్బులప్ప, అజయ్, ప్రకాశ్, ఆనంద్, కోషాధికారిగా నర్సప్ప, సాంస్కృతిక కార్యదర్శిగా పకీరప్ప, సలహాదారులుగా అంజిలప్ప, రాములు, అమృతప్ప, భగవంతు, శ్రీనివాస్, రాములు, గుండప్ప, సభ్యులుగా నరేశ్, శేఖర్, రమేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబ్కేర్ ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, కవి, రచయిత మాసాని వెంకటయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి




పాఠశాలలో వండిన అన్నంను పరిశీలిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 16):**
విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. వంట గది, వండిన అన్నం, కూరగాయలు, స్టోర్ రూమ్‌లో బియ్యం, ఇతర వంట సామాగ్రిని పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచడంతో నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించాలి

- బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కార్యదర్శి రాపోల్ నర్సిములు



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**దోమ, మేజర్‌న్యూస్ (జులై 16):** వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో దోమ మండల ఎంపీడీఓగ్యాయ కు వినతి పత్రం అందజేశారు. దోమ మండల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు రాపోల్ నర్సింలు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని రేకులషెడ్డు గుడిసెలో ఉంటున్న వారిని గుర్తించి మండల ఎంపీడీవో గ్రామ సెక్రెటరీ పరిశీలించి గుర్తించి అర్హులు అయిన వాళ్లకే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఇల్లు లేని పేదలకు కాకుండా అధికార పార్టీలో ఉన్న వాళ్లకు మాత్రమే చేస్తున్నారు.పేదలను గుర్తించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఈ సమస్యను పరిష్కరించకపోతే త్వరలో పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీ నుండి నిరసన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాపూల్ వెంకట్,దస్తయ్య,వెంకట్ పాల్గొన్నారు.

# బిజెపి నేతలు బడంగ్‌పేటలో రిలే నిరాహార దీక్ష...



- కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు కబ్జాలకు పాల్పడుతూ...
- అన్యాక్రాంతం అవుతున్న పార్కు స్థలాలను పరిరక్షించాలి
- బిఎంసి లో వేల గజాల పార్కు స్థలాలు అన్యాక్రాంతం
- భారతీయ జనతా పార్టీ నేతలతోపాటు అందెల శ్రీరాములు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): వివిధ కాలనీలలో పార్కు స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నందుకు భారతీయ జనతా పార్టీ రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి ల ఆధ్వర్యంలో అన్యాక్రాంతం అవుతున్న పార్కు స్థలాలను పరిరక్షించాలని కోరుతూ బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, రంగారెడ్డి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు కలిసి కార్పొరేషన్ ను అవినీతిలో ముంచారని మండిపడ్డారు. కార్పొరేషన్ లో కొన్ని వేల గజాల పార్కు స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు. ఈ అన్యాక్రంతం పై భారతీయ జనతా పార్టీ నాయకులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరు పార్టీలు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వెంటనే కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకొని కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామిరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పేతుల పుల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, పాలు బాయ్ లక్ష్మణ్, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, సైదులు, రాంబాబు గౌడ్, రాష్ట ఓబిసి మోర్చ నాయకులు లాలా సందీప్, రవి గౌడ్, కుంటి భాస్కర్, మంత్రి మహేష్, సాయి సంతోష్, కొండల్ యాదవ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల మంజూరుతో నిరుపేద కుటుంబాల్లో హర్షాతిరేకాలు

**– కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్**



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 16): 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నెరవేర్చితీరుతుందని కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఇండ్లులేని నిరుపేదలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు మొదలు బిల్లుల విడుదల వరకు ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా వ్యవహరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు సుదర్శన్‌గౌడ్ బుధవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో కొత్తూర్ మున్సిపాలిటిలో మొదటివిడతగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో 7మంది లబ్ధిదారులకు మొదటి బిల్లు లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమఅయినట్లు ఆయన వివరించారు. మిదటి బిల్లు లక్ష రూపాయలు జమ కావడంతో ఇండ్లు నిర్మించుకుంటున్న నిరుపేదల కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని, ఈ సందర్భంగా తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుపేదలంతా జేజేలు పలుకుతున్నట్లు తెలిపారు. కొత్తూర్ మున్సిపాలిటిలో మొదటి బిల్లు విడుదలైన లబ్ధిదారుల్లో 2వ వార్డుకు చెందిన మంగలి సునిత, 3వ వార్డుకు గౌతపురం అనిత, కోస్గీ శంకరమ్మ, 4వ వార్డుకు చెందిన పొట్లోల్లు జయమ్మ, 10 వా వార్డుకు చెందిన కొత్త భవాని, 12వ వార్డుకు చెందిన పాశం పార్వతమ్మ, వి. సత్యనారాయణలు ఉన్నట్లు కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్ వివరించారు.

# ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం తగ్గించాలి

**ఎస్టీయూ జిల్లా అద్యక్షుడు పుట్టపాక ప్రవీణ్ కుమార్**



మంచాల, మేజర్ న్యూస్ (జులై 16) : ఉపాధ్యాయులపై అధికంగా మోపుతున్న బోధనేతర పనుల భారం తగ్గించాలని ఎస్టీయూ జిల్లా అద్యక్షుడు పుట్టపాక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నోముల, లింగంపల్లి, మంచాల, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ, జాపాల, ఆరుట్ల పాఠశాలలో సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలంటే బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని కోరారు. ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ వినియోగించవద్దని అందులోనే అన్ని నమోదు చేయాలనడం ఎంతరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు ఉదయమే సెల్‌ఫోన్‌లో నమోదు చేయడం మధ్యాహ్న భోజనం, పరీక్షల ఫలితాలు , విద్యార్థుల వివరాలు మొదలగు తదితర పనులను నమోదు చేయడం మూలాన విలువైన సమయం వృధా అవుతుందని చెప్పారు. నమోదు యాప్‌లు సరిగ్గా రాకపోవడం, సర్వర్ రాకపోవడం వలన ఉపాధ్యాయుల విలువైన సమయం సెల్‌ఫోన్‌లోనే గడపాల్సి వస్తుందని వాపోయారు. అధికారులు స్పందించి తక్షణమే ఈ నింపుడు, పంపుడు కార్యక్రమాన్ని రద్దు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..జీపీఈ బిల్లులు, సరెండర్ బిల్లులు, సప్లిమెంటరీ బిల్లులు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి నెల రూ. 700 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఆరు నెలలుగా రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత ఫెన్షన్ వెంటనే వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు ఎవి సుధాకర్, జిల్లా నాయకులు జయానంద్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దాత సహకారంతో పోచమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 16) :చేవెళ్ల గ్రామంలోని పోచమ్మ ఆలయ ఆవరణలో చేవెళ్ల గ్రామానికి చెందిన పెంజర్ల అనంత్‌రెడ్డి స్వంత డబ్బులతో సీసీ రోడ్డు పనులు చేపట్టేందుకు ముందుకొచ్చారు. బుధవారం సీసీ రోడ్డు పనులను బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువ నాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. బోనాల సందర్భంగా ఆలయానికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి మంచి మనస్సుతో చేవెళ్ల వాస్తవ్యులు పెంజర్ల అనంత్‌రెడ్డి స్వంత డబ్బులతో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. బోనాల పండగ సందర్భంగా పోచమ్మ ఆలయ ఆవరణం పరిశుభ్రంగా ఉంచేందుకు స్వంత డబ్బులతో సీసీ రోడ్డు వేయించడం జరిగిందని అనంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు. అనంతరం ఆలయం ఆవరణలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, గ్రామస్తులు నత్తి క్రిష్ణారెడ్డి, బండారి వెంకట్‌రెడ్డి, బండారి రాంరెడ్డి, బండారి శ్రీకాంత్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పేద కుటుంబానికి అండదండ సీఎం రిలీఫ్ ఫండ్

★ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ మేయర్ అందజేత



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకుంటున్న నిరుపేద కుటుంబానికి అండదండ, సీఎం రిలీఫ్ ఫండ్ అని మాజీ మేయర్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మాజీ మేయర్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి చేతుల మీదేగా నిరుపేద కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న పేదవారికి ప్రభుత్వం అండగా ఉండాలని, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. బాధితులు కేశవులు, నూర్ జాన్ బేగం, అంజయ్య, భాస్కరాచార్యులు, కడారి బిక్షపతి కుటుంబాలకు మంజూరైన చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, బద్దం రాము గౌడ్, జెల్ల రమేశ్ గౌడ్, నీరుడు శ్రీరాములు, ఉమేష్, నయనా చారి, గిరి ముదిరాజ్, మసూద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రామచందర్‌రావుకు శుభాకాంక్ష తెలిపిన మహేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 16) : బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచందర్‌రావుని బుధవారం తలకొండపల్లి మండల బీజేపీ నాయకులు ఇమ్మడి మహేష్ హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

## పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్...



కార్యక్రమంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 16):**
మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి ఎమ్మెల్యే క్యాంపు బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళ సంఘాలకు రూ1.19 కోట్లు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... సమాజంలో మహిళలు శక్తివంతులై కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి వివిధ రకాల పథకాలను మహిళల పేరిట ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడానికి గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా వ్యాపారాల్లో ప్రోత్సహించడానికి వడ్డీ లేని రుణాలను ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలను మహారాణులను చేస్తున్నామని తెలిపారు. మహిళ సమఖ్య ద్వారా ఆర్టీసీ లో బస్సులను మహిళలకు, మరియు మహిళల పేరిట పెట్రోల్ బ్యాంకు లను ఇస్తున్నామని తెలిపారు.



మహిళలకు కుటుంబం పట్ల ఉన్న శ్రద్ధ గొప్పది వారు భవిష్యత్తును తీర్చిదిద్దే స్థోమతగల వారు కాబటి మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నారు. మీరు పౌష్టిక ఆహారాన్ని ఇందిరమ్మ క్యాంటీన్లో అమ్మడమే కాకుండా ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. మహిళ ప్రోత్సాహంతోనే భవిష్యతు ఉంటుందని తెలిపారు. మహిళ సమాఖ్య ద్వారా ఎన్నో కార్యక్రమాలను తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ లో ఐటీ సెక్టార్ లో మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి మండలంలో మహిళ సమాఖ్య ద్వారా వడ్డీ డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. మొత్తం రూ.11 కోట్ల 11 లక్షలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తునటువంటి మహిళలు ప్రభుత్వం చేస్తునటువంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి కులం వారికి కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన పదేండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇనస్తున్నామన్నారు. పరిగి నియోజకవర్గానికి 5143 రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. ప్రతి పేదవాడికి రేషన్ షాపుల ద్వారాలో సన్నబియం పంపిణీ చేస్తుందన్నారు. 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని మరో 3500 ఇండ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రోడ్లను అభివృధి చేయాలనే లక్ష్యం తో నియోజకవర్గంలో ప్రధాన రోడ్లను అభివృధి చేస్తున్నామని..
అంతర్గత రోడ్లను కూడా అభివృధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పూడూరు మండల అధ్యక్షుడు సురేందర్, మహమ్మదాబాద్ అధ్యక్షుడు కేఎం నారాయణ,గండీడ్ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, ఎర్రగడ్డ పల్లి గోపాల్,చిన్న నర్సింలు,దండు అశోక్,అనెం ఆంజనేయులు,తౌరియా నాయక్, సర్వర్, వెంకటేష్,భాస్కర్ రెడ్డి,నస్కల్ వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

● తల్లిదండ్రులు ఈశ్వరమ్మ,శంకరప్ప జ్ఞాపకార్థం ● పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు పంపిణీ

**యాలాల్ మేజర్ న్యూస్ (జూలై 16)**
తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు తమ స్వగ్రామంలో తల్లిదం డ్రులు ఈశ్వరమ్మ,శంకరప్ప జ్ఞాపకార్థం ప్లేట్లు,గ్లాసు లు పాఠశాల విద్యార్థులకు అందజేశారు, తిమ్మాయి పల్లి గ్రామంలో తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించేం దుకు కృషి చేస్తాం అన్నారు,విద్యార్థిగా నేను చదివిన ఈ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా స్వగ్రామనికి రావడం.. నాకు చాలా గర్వంగా సంతోషంగా ఉంది..ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ... సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా అందత్వ నివారణే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు.నా తల్లిదండ్రుల, గురువు ల, పెద్దల ఆశీర్వాదంతో స్వయంశక్తితో ఎదిగి ఈ స్థాయిలో మీముందు ఉన్న,నేను పుట్టిన మన తిమ్మాయిపల్లి గ్రామం నుండి లయన్స్ క్లబ్ అధ్యక్షు నిగా సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలనినా తల్లిదండ్రులు ఈశ్వరమ్మ,శంకరప్ప జ్ఞాపకార్థం అన్నారు, పాఠశాల



విద్యార్థులు మీరందరు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు గ్రామనికి మంచి పేరు తీసుకు రావాలి ఆకాంక్షిస్తూ, లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు సభ్యులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్ శరణబసప్ప, లైన్స్ క్లబ్ సెక్రటరీ మాంకాల నటరాజ్, లైన్స్ క్లబ్ ట్రెజరర్ గౌరీశంకర్, సల్ల దామోదర్ సోమని,బసన ప్ప,గోపాలకృష్ణ, వీరప్రసాద్, సంగప్ప ఈ కార్యక్రమంలో తిమ్మయిపల్లి గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు తిమ్మాయిపల్లి గ్రామ పెద్దలు విట్టల్ రెడ్డి, భీమప్ప ,కృష్ణ,లక్ష్మమ్మ గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయురాలు అలవేలు, ఉపాధ్యాయులు జుంటుపల్లి రామకాంత్, జయంతి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ భాగ్యమ్మ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

## డాక్టర్ షేక్ హమీద్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జులై 16):**
నిరుపేదల కోసం డాక్టర్ షేక్ హమీద్ ఆధ్వర్యంలో బుధవారం రోజు శంకర్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేయడం జరిగింది.చౌడాపూర్ మండల మండల ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ షేక్ హమీద్,శంకర కంటి ఆస్పత్రి వారు తెలిపారు.ఈ వైద్య శిబిరానికి వచ్చే ప్రజలు తమతో పాటు ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డ్ తీసుకొని రావాలని తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో వివిధ గ్రామాల ప్రజలు శంకర్ కంటి ఆస్పత్రి వైద్యులు,డాక్టర్ షేక్ హమీద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామాల అభివృద్ధియే పరిగి ఎమ్మెల్యే లక్ష్యం

## చాకల్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జులై 16 ):**
గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి చెందాలంటే రవాణా మార్గం మెరుగ్గా ఉండాలనే సంకల్పించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చాకల్ పల్లి గ్రామా నికి పత్తేపూర్ మార్గాన బీటీ రోడ్డు లేక ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది లకు గురవుతున్నామని పరికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ల డంతో అడిగిన వెంబడే కాదనకుండా బీటీ రోడ్డు మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని గ్రామ కాంగ్రెస్ నాయకులకు సూచించ డం జరిగింది.బుధవారం రోజు గ్రామ కాంగ్రెస్ నాయకులు బీటి రోడ్డు పనులను ప్రారంభించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల వెంకటయ్య,చంద్రశేఖర్, విజయ్, బాలరాజ్,చెన్నయ్య,శ్రీను,పరమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు

# దరఖాస్తుల గడువు పొడిగింపు

## జూలై 20 వరకు డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయవచ్చు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 16) :**
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును జూలై 17 వరకు పొడిగించినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ప్రకటించింది.
విద్యా సంవత్సరం 2025కు సంబంధించి ఈ పురస్కారాల కోసం అర్హత కలిగి, ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు http://nation-alawardstoteachers.education.gov.in అనే కేంద్ర విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాల్సిందిగా జిల్లా విద్యాధికారిణి ఐ. విజయకుమారి సూచించారు.దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులు తమ సంబంధిత సర్టిఫికెట్లు, ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లను జూలై 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు వినియోగించు కోవచ్చని ఆమె సూచించారు.

# మొక్కలతోనే మానవాళికి మనుగడ...

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...**

**కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి**



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న కమిషనర్ జ్యోతి

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూలై 16):** మొక్కలతోనే మానవాళికి మనుగడ అని తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి అన్నారు. బుధవారం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తూముకుంట పురపాలక సంఘం శామీర్ పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగదిరి గుట్ట) విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ.... విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజం అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, శిల్ప రాథోడ్, డా క్టర్ అనిత, ధనవేని, అంతుల్, అధ్యాపకుల బృందం, విద్యార్థులు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన చైతన్య కిరణ్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 16)ః** తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ని వికారాబాద్ యువ నాయకులు మల్కాపురం చైతన్య కిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన అనంతరం స్థానిక రాజకీయ విషయాలపై చర్చించినట్లు తెలిపారు.

# మహిళలు సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రంథాలయ కమిటీ**

**మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి**



**కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 16):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని, పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం కప్పాటి పత్రిక ప్రకటనలో తెలుపుతూ...

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహాలక్ష్మీ పథకంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం క ల్పిస్తుందని, 500 గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్లు ఉచిత కరెంట్, మహిళలు ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు స్వయం సహాయక సంఘాలకు బలోపేతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. మహిళలు ఎస్‌హెచ్‌జీల ద్వారా తీసుకున్న ఋణాలకు గ్రామీణ ప్రాంతాలకు 300 కోట్లు, పట్టణ ప్రాంతాలకు 44 కోట్ల వడ్డీని ప్రభుత్వమే చెల్లిసుందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద ఋణ భీమా పథకాల చెక్కులను సైతం చెల్లిస్తుందని ప్రమాదవశాత్తు చనిపోతే భీమా పథకం కింద ఆమె కుటుంబానికి 10 లక్షల ఋణాలు తీసున్న వారి పేరుమీద మాఫీ చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో చనపోయిన 385 మంది సభ్యుల కుటుంబాలనకు ప్రమాద భీమా చెక్కులను ప్రభుత్వం చెల్లిస్తుందని పాండురంగారెడ్డి అన్నారు.

# దుర్వాసనతో ముక్కు మూసుకునే దుస్థితి!

- మేడ్చల్‌లో ఓపెన్ డ్రైనేజీ దుర్గంధం..
- విద్యార్థులు, వాహనదారుల అవస్థలు



దుర్గంధమైన ఓపెన్ డ్రైనేజీ

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 16):** ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న సైబెరేజ్ స్కూల్ వెళ్లే మార్గంలో డ్రైనేజ్ నీరు పొంగిపొర్లుతూ రోడ్డుమీదకు వస్తుండటంతో మేడ్చల్ పట్టణ ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎన్‌హెచ్ 44 రహదారి వెంట ఉన్న ఈ ప్రాంతంలో ఓపెన్ డ్రైనేజీ నుండి దుర్వాసన వెదజల్లుతూ, రోడ్డంతా మురికి నీటితో నిండిపోవడంతో నడిచేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు, స్థానికులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితిలో ఉన్నారు. పక్కనే ఉన్న స్కూల్ విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరగతులు ముగిశాక విద్యార్థులు ఈ మార్గం గుండా ఇంటికి వెళ్లాల్సి రావడం, మురికి నీటిలో నడవాల్సిన అవసరం రావడం వల్ల వారు ఆందోళ న చెందుతున్నారు.వర్షాకాలం కావడంతో నీరు నిలిచి ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఇది డెంగ్యూ వంటి రోగాల వ్యాప్తికి దారితీయవచ్చని ప్రజలు భయపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనదారులు కూడా దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు."ఓపెన్ డ్రైనేజీ నుంచి మురికి నీరు బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలి. రోడ్డుపై మురికి నిలిచే పరిస్థితి తక్షణమే తొలగించాలి" అని స్థానికులు కమిషనర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోచమ్మతల్లి అందరిని చల్లగా చూడాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సంగెంలో పోచమ్మ దేవత విగ్రహా ప్రతిష్టాపనకు హాజరు



సంగెం పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 16):** పోచమ్మతల్లి అందరిని చల్లగా చూసి మంచి వర్షాలు కురిపించాలని, పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వేడుకున్నారు. కేశంపేట మండలం సంగెంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో బుధవారం పోచమ్మతల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేవాలయంలో స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూజారులచే ఆశీర్వచనాలు అందుకు న్నారు. ఆషాడ మాసం, శ్రావణమాసంలో ప్రజలు గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకుని దేవతమూర్తుల కృపను పొందాలన్నారు. సాయంత్రం గ్రామ మహిళలు పోచమ్మతల్లి దేవాలయం వరకు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ యాద య్యయాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేషం, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, సీనియర్ జర్నలిస్టు రాఘవేందర్‌గౌడ్, నాయకులు జగదీశ్వర్, రాణి, అనసూయమ్మ, ఆనంద్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, పర్వతాలు, మధుసూధన్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, ఇబ్రహీం, వినయ్‌రెడ్డి,ప్రజలు పాల్గొన్నారు.

# సిట్ విచారణకు హాజరైన తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి...

**జూబ్లీహిల్స్ పిఎస్‌లో విచారణ చేసిన సిట్ టీమ్**




సిట్ విచారణకు హాజరైన బాల్ రెడ్డి

**తాండూరు, మేజర్ న్యూస్ (జూలై 16):** వికారాబాద్ జిల్లా తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి బుధవారం నాడు సిట్ విచారణకు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో భాగంగా సిట్ అధికారులు నోటీస్‌లు ఇవ్వడంతో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో జరుపుతున్న విచారణకు హాజరయ్యారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చాలా మంది నేతల ఫోన్స్ ట్యాప్ కావడం ఇప్పుడు రాష్టంలో రచ్చ రచ్చ జరుగుతున్న విషయం తెలిసిందే. తాండూరు ప్రాంతం కు చెందిన దాదాపు గా పదిహేను మంది వరకు సిట్ విచారణను ఎదుర్కొంటున్నారు. ఇందులో భాగంగానే బాల్ రెడ్డి మొదటి సరి విచారణకు హాజరయ్యారు సిట్ అధికారులు అడిగిన అన్నీ ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చాను అని, తమ మాటలు రికార్డు చేశారు అని బాల్ రెడ్డి పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై16):** మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు యదీష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా నూతనంగా ఎన్నికైనటువంటి రంగారెడ్డి రూరల్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాధవచారి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల కోసం లంచం ఇవ్వొద్దు

**● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



సమవేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూలై 16):** బషీరాబాద్ మండలం ఎక్మెయి గ్రామంలో పుప్పలి అలవేలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జెడ్పిఎచ్ఎస్‌లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే బీఎంఆర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎలక్షన్స్ ఉన్నాయని, రాజకీయం చేయాలని ఎక్మెయి గ్రామానికి రాలేదన్నారు. నేను ఎమ్మెల్యే ఎలక్షన్స్ ప్రచారంలో చెప్పిన కాంగ్రెస్‌కి ఓటేయండి అభివృద్ధి మీ ఇంటికి వస్తుందని అన్న చెప్పిన మాట ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చానన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తాం అని అన్నారు. ఎక్మెయి గ్రామంలో ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు. మన ప్రజాప్రభుత్వంలో మొదటి దశలో 44 ఇళ్లు ఇచ్చాం. త్వరలో మళ్ళీ కొన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గతంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు, మన ప్రభుత్వంలో ఎక్మెయిలో 112 రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. రానివారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా 6 కోట్లు మన గ్రామాకే వచ్చాయన్నారు. మున్నూరు కాపు సంఘ సభ్యుల విన్నపం మేరకు రూ.10 లక్షలు మంజూరు చేస్తానని డీఎంతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. బషీరాబాద్‌లో ప్రజారోగ్యం కోసం 30 పడకల ఆస్పత్రిని తీసుకువచ్చామని తెలిపారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటామని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసి, తరగతులు ప్రారంభించామని తెలిపారు. దాదాపు 200 కోట్లతో లక్ష్మీనారాయణపూర్ - మైల్వార్ వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత పాలకులు మాటలే తప్ప, పనులు ఏనాడు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. లలితాదేవి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 16):**

సీజనల్ వ్యాధుల గురించి జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. లలితాదేవి తెలిపారు. ప్రస్తుతం ముఖ్యంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని ప్రజలను కోరారు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, చికున్ గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ఈ వ్యాధులు మన ఇల్లు, పరిసరాలలో సాధారణంగా పెరిగే అనాఫిలస్, క్యూలెక్స్ మరియు ఏడిస్ దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా ఈ సీజన్లో అక్కడక్కడ తరచుగా మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అవుతాయి. ఆహార పదార్థాలపై మూతలు పెట్టి ఉంచాలి. రోడ్డుల వెంట లభించే ఆహార పదార్థాలను తినకూడదన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు డెంగ్యూ నిర్ధారణ కాకుండా డెంగ్యూ చికిత్స చేయవద్దని, డెంగ్యూ గా అనుమానిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు రాపిడ్ టెస్ట్ కిట్ ల ద్వారా కాకుండా ఎలిసా పరీక్ష విధానం ద్వారా మాత్రమే నిర్ధారణ చేసి డెంగ్యూ చికిత్స ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో డెంగ్యూ నిర్ధారణ అనంతరం చికిత్స అందించినట్లయితే ఆ పేషంట్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తప్పక అందజేయాలన్నారు. ముఖ్యంగా జిల్లా ప్రజలందరికీ విన్నవించినది ఏమనగా దోమల పెరుగుదలను నియంత్రించడమే కాక దోమ కాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. అంతేకాక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల పట్ల వెంటనే ప్రతిస్పందించేందుకు ఎపిడెమిక్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# స్నేహితుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు...

**ఇప్పటికే పలువురికి సహాయం అందజేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న పరిగి జడ్పీహెచ్ఎస్ నెంబర్ 2 పదవ తరగతి 2002-03వ సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు...**



స్నేహితుడికి నిత్యావసర వస్తువులు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు.

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 16) :**

ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచింకుతుంబానికి ధైర్యాన్ని నింపిన చిన్ననాటి స్నేహితులు (క్లాస్ మెట్స్) వివరాల్లోకి వెళ్తే...వికారాబాద్ జిల్లా పరిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నెంబర్ 2 కు చెందిన పదవ తరగతి 2002 -2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరు కలిసి పరిగికి చెందిన తమ స్నేహితుడు అప్సర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థకంగా ఇబ్బందులు పడుతున్నాడనే విషయం తెలుసుకుని స్నేహితులందరూ కలిసి చందాలు వేసుకొని నెలకు సరిపడా కిరాణా సామాగ్రి, బియ్యం నగదును అప్సర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... పరిగి పట్టణానికి చెందిన తమ బ్యాచ్ కు పూర్వ విద్యార్థి అప్సర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో పాటుగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి రావడంతో తమ కుటుంబానికి అండగా ఉండేందుకు చిరు సహాయం అందించేందుకు అందరం కలిసికట్టుగా చందాలు వేసుకొని చిరు సహాయం అందజేశామని తెలియజేశారు. ఆపదలో ఉన్న వారికి సహాయం అందజేస్తామని తెలియజేశారు. తమ బ్యాచ్ ఆధ్వర్యంలో గతంలో కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేష్, బాబా, ప్రవీణ్ బిచ్చయ్య, చిమ్నా, వెంకటేష్, సందీప్, బాబు తదితరులు ఉన్నారు.

## అవుశాపూర్‌లో విద్యుత్, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 16):**
అవుశాపూర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాను భాజపా నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి కోరారు. బుధవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అవుశాపూర్ న్యూ సిటీ కాలనీలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరైన రాధిక గుప్తాను స్థానిక భాజపా అధ్యక్షులు చీమల భాను యాదవ్‌తో కలిసి నీటి, విద్యుత్, డ్రైనేజీ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వెలగని వీధి దీపాలు, విద్యుత్ కోతలు, నీటి ఎద్దడి, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థలతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

సమస్య లన్నీ పరిష్కరించాలని కమిషనర్ రాజేష్ ను ఆమె ఆదేశించారు. నాయకులు కృష్ణ, మహేష్, వెంకటేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అవుశాపూర్‌లో మొక్కలు నాటిన ఏసీ రాధిక గుప్తా



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 16):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుశాపూర్ లో వన మహోత్సవంలో భాగంగా బుధవారం న్యూ సిటీ కాలనీలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై మున్సిపల్ కమిషనర్ రాజేష్ తో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆమె సూచించారు.

## గార్లపల్లి బాలకృష్ణానూతన ట్రాన్స్ ఫార్మర్‌ని ప్రారంభించినా సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 16):** ప్రజలందరూ చైతన్యంతో ఉండాలని భాస్కర్ గౌడ్ తెలిపారు. మంగళవారం గార్లపల్లి బాలకృష్ణానూతన ట్రాన్స్ ఫార్మర్ ని ప్రారంభించారు. నల్ల సాయిలు. మేకల పెంటయ్య, బుసాని వెంకటయ్య, నల్ల నర్సింలు, ఏర్పుల రాములు, బుసాని కృష్ణయ్యా తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...



ఏఈజే రాఘవేందర్ రావు

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై16):**
నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట ఏఈ జె. రాఘవేందర్ రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 కెవి శామీర్ పేట సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్ స్నేహ ఫామ్స్ మరమ్మతుల కారణంగా ఉద్దె మర్రి గ్రామం, లింగాపూర్ తాండ, స్నేహ పౌల్ట్రీ ఫార్మ్స్, పప్పుల మిల్లు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు, 11 కెవి ఉషార్ పల్లి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉషారు పల్లి గ్రామము, బండకాడిపల్లి ప్రాంతము మరియు వ్యవసాయ క్షేత్రాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

# లార్డ్స్ విద్యార్థులకు అవసరమైన అంశాలపై విజ్ఞానాన్ని పెంపొందించుట

## లార్డ్స్ పాఠశాలలో విద్యార్థులకు క్యాబినెట్ ఎలక్షన్స్




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): ప్రతి విద్యార్థికీ ఆత్మవిశ్వాసం, నాయకత్వపు లక్షణాలు కల్పిస్తూ అవసరమైన అంశాలపై విజ్ఞానాన్ని పెంపొందించడంలో మా లార్డ్స్ సంస్థలో ప్రత్యేకతతో కూడుకున్న లక్ష్యం అని చైర్మన్ సిద్ధల బీరప్ప అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనున్న లార్డ్స్ పాఠశాలలో స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లార్డ్స్ సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప తోపాటు పలువురు హాజరయ్యారు. విద్యార్థులందరూ గుర్తింపు కార్డుతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. లార్డ్స్ విద్యార్థులు నామినేషన్ల దాఖలు, ప్రచారం, పోలింగ్ ఎన్నికలలో పోటీ చేసిన వారి పేర్లను విద్యార్థులు ముద్రించుకున్నారు. విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, పోలింగ్ ఏజెంట్లుగా, వ్యవహరించి ఓట్లను లెక్కించి,ఫలితాల ప్రకటన వంటి ఏర్పాట్లు చేశారు. పాఠశాలలో ఎన్నికలపై అవగాహన ప్రత్యక్షంగా కలిగించినందుకు విద్యార్థులు లార్డ్స్ యజమాన్యానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లార్డ్స్ సంస్థ చైర్మన్, డైరెక్టర్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ... విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, నాయకత్వపు లక్షణాలు కల్పిస్తూ అవసరమైన అంశాలపై విజ్ఞాన్నీ పెంపొందించుటకు వినూత్న కార్యక్రమాలు లార్డ్స్ పాఠశాలలో ఎల్లవేళ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప, డైరెక్టర్ శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి, డిన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, ఇన్చార్జి రేఖా సాగర్, ప్రిన్సిపాల్ భానురు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా గ్రూపుల బ్యాంకు వడ్డీకి రూ.76,56,211ల విడుదల

**▸▸ మాడ్గుల మండలంలోని 816 ఎస్‌హెచ్‌జిలకు 2024 సంవత్సర 5నెలల వడ్డీ జమచేసిన ప్రభుత్వం**

**▸▸ వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 16): మాడ్గుల మండలంలోని 816 మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు రుణాలకు సంబంధించి బుధవారం రాష్ట్ర ప్రభుత్వం 76లక్షల 56వేల 211 రూపాయల వడ్డీ డబ్బులను ఆయా గ్రూపుల బ్యాంకు ఖాతాలకు జమచేయడం జరిగిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహిళా గ్రూపులకు ఇచ్చిన హామి మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ మహిళల బ్యాంకు రుణాల వడ్డీని చెల్లించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ మేరకు మహిళా గ్రూపుల బ్యాంకు రుణాల వడ్డీ నిధుల విడుదల వివరాలు బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 816 స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిలో గత యేడాది ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో తీసుకున్న రుణాలకు గ్రూపులకు ప్రభుత్వం 76,56,211 రూపాయల నిధులు జమచేసినట్లు వివరించారు. ఒకవేళ మహిళా గ్రూపులు ఇప్పటికే ఆయా మాసాలకు వడ్డి చెల్లించి వున్నట్లయితే గ్రూపు సభ్యురాండ్ల అవసరాలకు ప్రభుత్వం జమచేసిన నిధులు తీసుకోవచ్చని భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జయరాంతాండలోని 20 గ్రూపులకు గాను 135553 రూపాయలు, అప్పారెడ్డిపల్లిలోని 25 గ్రూపులకు గాను 277337 రూపాయలు, గుడితాండలోని 10 గ్రూపులకు గాను 93328 రూపాయలు, నాగిల్లలోని 55 గ్రూపులకు గాను 594463 రూపాయలు, కాట్రగానితాండలోని 13 గ్రూపులకు 52442 రూపాయలు, కొర్రతాండలోని 10 గ్రూపులకు గాను 12119 రూపాయలు, ఆర్కపల్లిలోని 56 గ్రూపులకు 500483 రూపాయలు,పాత బ్రాహ్మణపల్లిలోని 42 గ్రూపులకు 440713 రూపాయలు,కొత్త బ్రాహ్మణపల్లిలోని 22 గ్రూపులకు 247582 రూపాయలు, పల్గుతాండలోని 7 గ్రూపులకు 73793, పల్లెతాండలోని 11 గ్రూపులకు112361, అన్నెబోయిన్‌పల్లిలోని 17 గ్రూపులకు 89836, అందుగులలోని 24 గ్రూపులకు 279234 రూపాయల వడ్డీ నిధులు ప్రభుత్వం జమచేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అంతంపేటలోని 9 గ్రూపులకు 103612, కూభ్య తాండ లోని11 గ్రూపులకు 36527, నర్సంపల్లిలోని 13 గ్రూపులకు136077, ఇర్విన్‌లోని 66 గ్రూపులకు 618359 రూపాయలు, గిరికొత్తపల్లిలోని 20 గ్రూపులకు 131911 రూపాయలు, దిల్‌వార్ ఖాన్‌పల్లిలోని 15 గ్రూపులకు168850, శెనిగె లగుట్టతాండలోని 5 గ్రూపులకు 23787, నల్లజెర్వులోని 16 గ్రూపులకు 147906, కలకొండలోని 29 గ్రూపులకు 287740 రూపాయల వడ్డీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమచేసినట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు.



అదేవిధంగా ఫిరోజ్‌నగర్‌కు చెందిన 18 గ్రూపులకు 185835, దొడ్లపహాడ్‌కు చెందిన 22 గ్రూపులకు 285285 , అవురుపల్లికి చెందిన 34 గ్రూపులకు 354156 రూపాయలు,చంద్రాయన్‌పల్లికి చెందిన 13 గ్రూపులకు 99956 రూపాయలు, నల్లవారిపల్లికి చెందిన 30 గ్రూపులకు 280860 రూపాయలు,కొల్కులపల్లికి చెందిన 68 గ్రూపులకు 685351 రూపాయలు, మాడ్గులకు చెందిన 88 గ్రూపులకు 740346 రూపాయల వడ్డీ నిధులను ప్రభుత్వం జమచేయడం జరిగిందని వివరించారు. నర్సాయపల్లికి చెందిన 20 గ్రూపులకు 209790 రూపాయలు, సుద్ధపల్లికి చెందిన 27 గ్రూపులకు 250619 రూపాయల వడ్డీ నిధులను ప్రభుత్వం ఆయా మహిళా గ్రూపుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు బికెఆర్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో బిఆర్ఎస్‌లో చేరికలు



**– కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 16): ప్రజలకిచ్చిన హామిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యానికి గురైందని, ప్రజాపాలన పేరుతో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్‌తో విసుగుచెందిన ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్చందంగా బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కు పరిపాలనపై సరైన అవగాహన లేక రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఆయన విమర్శించారు. ఈమేరకు కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన మర్ల రాజేందర్ యాదవ్ బుధవారం కాంగ్రెస్ పార్టీని వీడి దశరథ్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి ఆయన గులాభి కాండువాలు కప్పి సాధరంగా బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం దశరథ్‌నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ పై నమ్మకంతో గులాబీ గూటికి చేరిన రాజేందర్ యాదవ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు, మంత్రిపల్లి మాజీ సర్పంచ్ సుంకరి భాగ్యమ్మ జంగయ్యగౌడ్, బిఆర్ఎస్ మక్తమాధారం గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జనీల్, చందు సోమ్లా కిషన్, జగన్, రాజేష్ , శ్రీకాంత్, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితను సమర్థవంతంగా నిర్వహించాలి : చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 16) ఃఓటర్ల జాబితను సమర్ధవంతంగా నిర్వహించాలని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చేవెళ్ల మండలంలోని బీఎల్‌వోలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎన్నికల అధికారుల ఆదేశాల అనుగుణంగా గ్రామాల్లో ఓటర్ల జాబితాను పక్కగా చేపట్టాలని సూచించారు. చేవెళ్ల మండలంలో 64బూత్‌లు ఉన్నాయని తెలిపారు. బూత్‌ల వారిగా కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు పక్కగా చేపట్టాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో ఎదైన సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ బి.కృష్ణయ్య, ఎన్నికల అధికారి కృష్ణయ్య, పాండు, శిక్షకులు ఆశీర్వాదం, అక్బర్, బిఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో కమ్మెట మాజీ ఉపసర్పంచ్ మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 16) ఃగుండెపోటుతో కమ్మెట మాజీ ఉపసర్పంచ్ క్రిష్ణగౌడ్ మృతి చెందారు. క్రిష్ణగౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, పలువురు నాయకులు కమ్మెట గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రిష్ణగౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్‌పార్టీలో చురుకైన పాత్ర పోషించారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.

# మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 16):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన హరి ఓం కుమార్ జీవనోపాధి కోసం రెండు నెలల క్రితం తన భార్య కాంతి దేవి ( 26) తో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి వలస వచ్చారు. అతని భార్య వారి నివాసానికి సమీపంలో ఉన్న చాక్లెట్ కంపెనీలో పనిచేస్తుంది. అయితే ఈ నెల 14న ఉదయం 9 గంటల ప్రాంతంలో, ఓం కుమార్ తన డ్యూటీకి వెళ్ళాడు. ఆరోజు అతని భార్య ఇంట్లోనే ఉంది. అదే రోజు రాత్రి 10 గంటలకు ఓం కుమార్ తన డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చి చూడగా అతని భార్య ఇంట్లో కనిపించలేదు. దీంతో అతను తన భార్య గురించి బంధువులు, స్నేహితుల వద్ద, చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ప్రయోజనం లేకపోయింది. అతని భార్య హిందీ, బోజ్పురి భాషలు మాత్రమే మాట్లాడుతుందని, రాహుల్ కుమార్ అనే వ్యక్తి తన భార్యను తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానిస్తూ, హరి ఓం కుమార్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# బీజేపీలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తకు ప్రత్యేక స్థానం..!

**● వికారాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్‌గా నియామకం**

**● రాష్ట్రవ్యాప్తంగా మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తాకు ప్రత్యేక స్థానం ● హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ నేతలు**

**యాలాల, మేజర్ న్యూస్:(జూలై 16) :** మండల మాజీ ఎంపీపీ,బీజేపీ రాష్ట్ర నాయకులు బాలేశ్వర్ గుప్తా భారతీయ జనతా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర అధిష్టానం వికారాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్‌గా బాధ్యతలు కట్టబెట్టింది. సామాన్యుడికి కూడా అందలంవేసే బిజెపి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రాధాన్యత ఇస్తుందనడానికి ఇది ప్రత్యేక నిదర్శనం. గ్రామపంచాయతీ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన తాళ్లపల్లి బాలేశ్వర గుప్తా అంచలం చలుగా ఎదుగుతూ యాలాల మండల పీఏసీఎస్ చైర్మన్ గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు.మండల వ్యాప్తంగా తనకున్న పేరు ప్రఖ్యాతులు, మంచి పేరుతో ఎంపీపీగా యాలాల మండల బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారు.2009వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ తరపున తాండూరు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో ప్రధాన భూమిక పోషించారు. జిల్లా వ్యాప్తంగా యాలాల మండలం నుండి అత్యధిక ఓట్లను బీజేపీకి అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు.తాండూరు నియోజకవర్గంలోనే అత్యధిక ఓట్లు యాలాల మండలం నుండే రావడం బాలేశ్వర్ గుప్తా అంకిత భావానికి,



అకుంఠిత దీక్షకు ప్రత్యక్ష నిదర్శనం.తనకు అప్పగించిన ఏ చిన్న పనైనా,ఎంత పెద్ద పనైనా అలవోకగా భుజస్కందాలపై వేసుకొని విజయ తీరాలకు చేర్చడంలో బాలేశ్వర గుప్తాకు ఎదురు లేదు.రాష్ట్ర అధిష్టానం వికారాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఆ బాధ్యతను ముందుకు తీసుకు వెళ్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయడమే కాకుండా ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా బాలేశ్వర్ గుప్తా తెలిపారు. తనకు ఇంత గొప్ప బాధ్యతను కట్టబెట్టిన పార్టీ అధిష్టానానికి, తనపై నమ్మకం ఉంచి తనకు పదవినందించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుకి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాజశేఖర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన వెన్నంటి ఉంటూ తన విజయంలో క్రియాశీలక భూమిక పోషించిన బీజేపీ కార్యకర్తలకు,పార్టీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు బాలేశ్వర్ గుప్తా జిల్లా ఎన్నికల కన్వీనర్ గా నియామకం కావడం పట్ల నేతలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# అధికార పార్టీ నేత రఘువీరారెడ్డి దౌర్జన్యం...

**● తమ భూమిలో నుంచి అక్రమంగా మట్టి తరలింపు ● రైతు ఎం.డి ఖలీల్**

వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై16):కాంగ్రెస్ పార్టీ నేత రఘువీరారెడ్డి తమ పై దౌర్జన్యానికి దిగుతున్నారని,తమ భూమిలో నుంచి అక్రమంగా మట్టి తరలింపు చర్యలకు పాల్పడుతున్నారని రైతు ఖలీల్ ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఫుడ్ విల్లా లో విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతు ఎం.డి ఖలీల్ మాట్లాడుతూ...తన స్వగ్రా మం వికారాబాద్ మండలం సర్పంపల్లి గ్రామం అని,తాను ధారూర్ మండలం లోని అంతారం గ్రామంలో భూమి కొనుగోలు చేశామని అన్నారు.అంతారం గ్రామంలో 29,30,31,33 సర్వే నంబర్‌లో 23 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేశామని అన్నారు.అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘువీరారెడ్డి తమ పొలంలో అక్రమంగా జేసీబీలు పెట్టి తవ్వి రోడ్ల కోసం మట్టి తరలింపు చేస్తున్నారని ఆరోపించారు.అతని పై ఎన్నో సార్లు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన,కలెక్టర్‌కు విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.అధికార పార్టీలో ఉండి ఎం చేసిన నడుస్తుందా అని నిలదీశారు.



తమ భూమి జోలికి రాకుండా చూడాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు.

**- తప్పుడు ఆరోపణలను ఖండించిన రఘువీరా రెడ్డి**

తన పై తప్పుడు ఆరోపణలు తగవని అన్నారు.తనను రాజకీయంగా ఎదుర్కొలేక ఆరోపణలు సారి కాదు.మట్టి తరలింపు చేసేది.ప్రభుత్వ రోడ్డు వేసేందుకు అది కూడా తాను కాదని వికారాబాద్‌కు చెందిన ఒక కాంట్రాక్టర్ అని వివరణ ఇచ్చారు.

# బీబీసీ ఉద్యోగి మృతి

**: బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**మానసిక వేధింపులే మృతికి కారణమన్న ఆరోపణలు**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 16):** ఎల్లంపేట మున్సి పల్ పరిధిలోని డబీల్‌పూర్‌లో ఉన్న భారత్ బైబిల్ కాలేజ్ (బీబీసీ)లో పనిచేసిన కె. నర్సింహారావు మృతి కేసులో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని అదే కాలేజ్ అడ్మిన్ మేనేజర్ భాస్కర్ ములకల డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "డైరెక్టర్ జోబ్ ఎల్ రెడ్డి, డీన్ కెన్నీ దామర, ఎల్స దామెర, డి.ఎస్.పి ప్రసాద్ తదితరులు గత ఏడాది నుంచీ నర్సింహారావును మానసికంగా వేధించడంతో పాటు ఉద్యోగం నుండి అకస్మాత్తుగా తొలగించారు. వేతనం, అలవెన్సులు ఇవ్వకుండా భౌతిక దాడులకు పాల్పడ్డారు" అని ఆరోపించారు.30 ఏళ్లుగా సంస్థకు సేవలందించిన నర్సింహారావు బుధవారం ఉదయం తీవ్ర మానసిక వేదనతో గుండెపోటుకు గురై మృతి చెందినట్టు ఆయన తెలిపారు. కేవలం రూ.300 జీతంతో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన నర్సింహారావు కాలేజ్ అభివృద్ధిలో విశేష పాత్ర వహించారని పేర్కొన్నారు."తక్షణమే బాధ్యులపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి" అని భాస్కర్ ములకల కోరారు. నర్సింహారావు మృతి పట్ల ఆయన సంతాపం తెలిపారు.

# ఔషాపూర్‌లో పచ్చదనానికి పునాది

**● 100 రోజుల కార్యాచరణలో భాగంగా మొక్కల నాటిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ● ఇంటింటికీ ఒక మొక్క**

**- భవిష్యత్ తరాలకు పర్యావరణ రక్షణను అందిద్దాం**




**మొక్కలు నాటే కార్యక్రమంలో... అదనపు కలెక్టర్ రాధికా గుప్తా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 16):** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా బుధవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఔషాపూర్ గ్రామంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు."ప్రతి ఇంటికి ఒక మొక్కనైనా నాటి, ప్రేమతో పెంచితేనే భవిష్యత్ తరం ఆరోగ్యంగా జీవించగలదు. పచ్చదనం కోసం మనందరం కలిసికట్టుగా ముందుకు రావాలి," అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు అనురాగ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు. వారు ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తూ, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించారు. స్థానిక ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభించింది. గ్రామ పరిసరాలు పచ్చగా మారే దిశగా ఈ కార్యక్రమం చైతన్యం నింపింది.

## తాండూరులో ఈ నెల 20,21న

# కాళికా దేవి బోనాల జాతర

**▸▸ ప్రతి ఏటా మాదిరిగానే ఘనంగా జాతర**

**▸▸ హాజరు కానున్న ప్రముఖులు**



తాండూరు ,మేజర్ న్యూస్ (జూలై 16):తాండూరు పట్టణంలోని ప్రముఖ అమ్మవరైనా శ్రీ కాళికా దేవి అమ్మవారి బోనాల జాతర ఈ నెల 20, 21,తేదీల్లో జరుపనున్నారు. అమ్మవారి జాతరకు సంబంధించి ఆలయ కమిటీ ప్రతినిధులు, అధికారులు, అన్నీ ఏర్పాట్ల కు శ్రీకారం చుట్టారు ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా జాతర ఉత్సవా లను జరుపనున్నారు. మొదటి రోజు కాగ్నా జలంతో అమ్మవారికి అభిషేకం తో పాటు మరో ఆరు కార్యక్రమాలు, మరుసటి రోజు అమ్మవారి ఉత్సవ సేవ, ఊరేగింపు, తదితర కార్యక్రమాలు చేపట్టానున్నారు, జాతర కు సంబంధించి ప్రముఖు లకు సమాచారం ఇచ్చారు.

## పెద్దాపూర్ చర్చి ప్రారఃబఃలో పాల్గోన్న మాజీ ఎమ్మెల్యే.

మర్పల్లి మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి10)మర్పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలోనూతనంగా నిర్మించిన మెతడిస్టు చర్చి ప్రారంభోత్సవంలో భాగంగా వికారాబాద్ మాజీఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గోన్నట్లు పారీ మండల ఉపాద్యక్షుడు డి.అశోక్ఓ ప్రకటనలో పేర్కోన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దైవచింతను అలవర్చుకోవాలనీ మన ఃశాంతి,ఉన్నడు ఆయురారోగ్యాలు కలుగుతాయనీ ఆయన సూచించారుఈ కార్యక్రమంలో నాయకలు లలిత,రమేవ్, శ్రీకాంత్‌రెడ్డి, బి.మధూకర్, మోహన్‌రెడ్డి, బి.రాచన్నమధూకర్, జైపాల్‌రెడ్డి, అంజయ్య,రమేశ్ ప్రబాకర్,రాంచందర్, తదితరులు పాల్గోన్నారు..

## భాజాపా నాయకుల మద్య భాయి.. భాయి

### అధ్యక్ష, పార్టీజిల్లా కార్యదర్శుల మధ్య ముష్టియుద్దం.

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై16)** మర్పల్లి మండల బాజాపా అధ్యక్షుడు రమేశ్వర్‌రెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి జి.మల్లేశ్‌యాదవ్‌ల మద్య మాటా పెరిగి ముష్టి యుద్దానికి దారితీసినట్లు సమాచారం. గత కొంత కాలంగా ఇద్దరి మధ్య సయేధ్య కుదరడం లేదని నేను గత కొన్నిసంవత్సరాలనుండి పార్టీని అంటుపెట్టుకుని పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశాననీ అప్పుడే వచ్చి అరవై ఎట్టాలన్న చందంగా నిన్న మొన్న వచ్చిన వారికి అధికప్రాధాన్యత ఇవ్వడం పై జీర్ణించుకోలేని పార్టీ కార్యదర్శి మల్లేశ్ యాదవ్ తన భాధనువ్యక్తం చేయగా తనే పార్టీ అధ్యక్షుడిని తనకు సముచిత స్థానం ఇవ్వడం లేదని రమేశ్వర్‌రెడ్డి ఒకరిపై ఒకరు దురుసుగా వ్యవరిస్తూ ఫోన్లో దష్షసిస్తూ గొడవలకుదిగి ఒకరిపై ఒకరు ముష్టి ఘాతుకానికి పాల్పడ్డు్ల తెలిసింది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఒక్కరిపై కరు దూషించుకొవడం పై పార్టీ మనుగడకు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయనీ.పార్టీని ముందుకు తీసుకు పోవాలంటే ఓపిక అవసరమనిఇలా చీటికి మాటికి దెబ్బలాడుకుంటే పార్టీ మనుగడకు ముప్పేననీ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూన్నారు.

## దోమలో ఘనంగా పోచమ్మ బోనాలు...

### పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ రాజిరెడ్డి



**దోమ,మేజర్ న్యూస్ (జూలై 15 ):** దోమ మండల కేంద్రంలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి గ్రామ మహిళా మణులు భక్తి శ్రద్దలతో బోనాల ఊరేగింపు ప్రసాదాల వడ్డీంపు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బోనాల ఊరేగింపు అనంతరం దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి పాల్గొని అమ్మ వారికీ మొక్కులు చెల్లించు కొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు జోషి శేషాద్రి రావు,వార్డ్ సభ్యులు బండి సాయిలు, యువకులు శ్రవణ్ కుమార్ రెడ్డి,ఈరారపు నారాయణ,శేఖర్,హరీష్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన ప్రభుత్వాసుపత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

▶▶ గత ప్రభుత్వహయంలో కడ్తాల్ పిహెచ్‌సి నిర్మాణానికి రూ.1.43 కోట్లు మంజూరు
▶▶ సిపిఒకు వినతిపత్రం అందజేసిన కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 16): ప్రజల ఆరోగ్యపరిరక్షణను కాంక్షించి గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కృషితో కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి ఒక కోటి 43 లక్షల రూపాయల నిధులు మంజూరుచేసినట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. మండల ప్రజల ఇబ్బందులను గుర్తించి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కడ్తాల్ మండల కేంద్రంలో పిహెచ్‌సి భవన నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయంలో సీపీఓకు మంజూరైన పిహెచ్‌సి భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా 42 ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు 66 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు చేయగా ఒక కోటి 43 లక్షల వ్యయంతో కడ్తాల్‌లో పిహెచ్‌సి భవన నిర్మాణం చేపట్టాలని గతంలో ఉత్తర్వులు వెలువడ్డప్పటికి ఎన్నికల నియమావళి నేపథ్యంలో ఆసుపత్రి నిర్మాణంలో కొంత జాప్యం జరిగిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిని అనుసరించి ఉన్న కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ మేరకు ప్రభుత్వం గత ప్రభుత్వహాయంలో మంజూరి అయిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే నిర్మించాలని ఆయన కోరారు. సిపిఒకు వినతిపత్రం అందజేసినవారిలో మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, మాజీ రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, నాయకులు యాదయ్య గౌడ్, బాలకృష్ణ, పర్వతాలు, వంశీ తదితరులున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు.

## శానిటేషన్ సిబ్బందికి పి.పి కిట్స్‌ను అందజేసిన కమిషనర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): శానిటేషన్ సిబ్బందికి కార్పొరేషన్ కమిషనర్ చేతుల మీదగా పి పి కిట్స్ ను పంపిణీ చేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు వందరోజుల ప్రణాళికలో భాగంగా నమస్తే డే కార్యక్రమంలో భాగంగా పి పి కిట్స్ ను శానిటేషన్ సిబ్బందికి అందజేస్తూ, అదేవిధంగా త్రిపోద్ పరికరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...త్రిపోద్ అంటే మూడు కాళ్ల చట్రం లేదా మూడు కాళ్ల స్టాండ్ మ్యాన్ వాల్ క్లీన్ చేసే మిషన్ అంటారు. ఈ పరికరాన్ని డ్రైనేజీలో ఎలా ఉపయోగించాలో సిబ్బందికి వేసి సూచించారు. శానిటేషన్ సిబ్బందికి త్రిపోద్ పరికిరాణి ఉపయోగించడంలో సుల్భతరం అవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు శానిటేషన్ వారు సమయం వృధా కాకుండా విలువైన ఆరోగ్యం కాపాడుకోవాలని కమిషనర్ సరస్వతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి జిఎఫ్ జాన్ కృపాకర్, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి,ఆర్ ఐ శంకర్, ఈ ఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ షాకోట్ గ్రామంలో కుమ్మరి ఆడపడుచులకు బోనాల పండుగ సందర్భంగా వస్త్రాలను అందజేసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి దంపతులు

గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 16) బోనాల పండుగ ను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకునే విధంగా. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి గత 5 సంవత్సరాల నుండి కొత్త ఒర్వడిని ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం దక్కేలా వారిని సన్మానించడంతోపాటు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. హైదర్ షాకోట్ గ్రామంలోని అమ్మవారి దేవాలయాల కు నిరంతరం సేవ చేస్తున్న కుమ్మరి ఆడపడుచులకు బుధవారం నాడు పూలపల్లి రాజేందర్ రెడ్డి స్వాతి దంపతులు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను డిప్యూటీ మేయర్ పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటి వరకు హైదర్ షాకోట్ గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేశానని వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బోనాల పండుగను నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి దేవాలయాలకు గ్రామ లోని వివిధ కులాలకు చెందిన పని వారిని గతంలో ఎవరు పట్టించుకునేవారు కాదని. తాను పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వారికి ఉన్నతమైన గౌరవం దక్కాలని ఉద్దేశంతో.



ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో వస్త్రాలని అందజేసి గౌరవించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదర్ షాకోట్ కుమ్మరి సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులు పథకాలనీ సద్వినియోగం చేసుకోవాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక పథకాలు, మహిళా సంఘం సభ్యులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో పట్టణ మహిళా సంఘాల సభ్యులు వివిధ వస్తువుల ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి పలువురు మహిళలు హాజరై వారు మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అభివృద్ధికి అనేక పథకాలను తీసుకొచ్చిందని ఆమె పేర్కొన్నారు. రకరకాల వస్తువుల ఉత్పత్తులతో ప్రదర్శించడం గొప్ప విశేషం అన్నారు. అట్టి పథకాలను మహిళా సంఘం సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సరస్వతి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధికారి, మేనేజర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్, ఆర్వో అధికారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించవద్దు

## హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులకు పలు కాలనీ వాసులు వినతి పత్రాన్ని అందజేతా



గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 16) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడా ప్రాంతానికి చెందిన విగ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, కేకే -2 నగర్, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీల మధ్యలో ఎస్ టి పి (సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ను ఏర్పాటు చేయకూడదని బుధవారం హైదరాబాద్ జలమండలి కార్యాలయంలో అధికారులను కలిసి వినతి పత్రాన్ని కాలనీవాసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సుమారుగా పది కాలనీల నివాసాల మధ్యలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ ఇలా ఏర్పాటు చేస్తారని అధికారులను ప్రశ్నించారు?. మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని. దీంతోపాటు వాతావరణ కాలుష్యం శబ్ద కాలుష్యం అవుతుందని అన్నారు. వీటితోపాటు పలు ఆరోగ్య సమస్యలు తలితే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి వివరించామని తెలిపారు. ఎమ్మెల్యే సైతం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులను పునః పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు అని తెలిపారు. హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు స్పందించి రెవెన్యూ శాఖ వారితో చర్చించి వేరొక ప్రాంతంలో ఎస్ టి పి నిర్మించడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఎన్.రవి, కుమార్ చారి, జయప్రకాష్, పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్పూర్ నారాయణ సి బి ఎస్ సి పాఠశాలలో కేబినెట్ ఇన్వాలేషన్ ఉత్సవం





గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 16)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ ప్రాంతానికి చెందిన నారాయణ సి బి ఎస్ సి పాఠశాలలో బుధవారం కేబినెట్ ఇన్వాలేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి తిరుపతి పాల్గొని విద్యార్థులను తరగతి వారిగా యూనిట్లుగా విభజించి మెడల్స్ ను బహూకరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. విద్యార్థులు విద్య తో పాటు నాయకత్వ లక్షణాలను లవర్చుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు ఈవ్ టీజింగ్ మైనర్ డ్రైవింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఉత్తమమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నగర్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు జి . సురేష్, హై స్కూల్ కోఆర్డినేటర్ జ్యోతిరావు,ప్రైమరీ స్కూల్ కోఆర్డినేటర్ తబిత, అకాడమి డీన్ తులసి, వైస్ ప్రిన్సిపల్ రమ్య, మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గూడులేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 16): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని గూడులేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యమని వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నేదునూరులో ఇందిరమ్మ పథకం ద్వారా 111 ఇండ్లు మంజూరు కాగా అందులో నిజమైన పేదవారు 57 మందిని గుర్తించి ప్రొసిడింగ్‌లు ఇచ్చారు. అందులో ప్రభుత్వం బేస్‌మెంట్ వరకు పూర్తైయిన ఇండ్ల లబ్దిదారులకు లక్ష రూపాయలు మంజూరు చేసింది. బుధవారం పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుష్పదర్శన్, సింగిల్ విండో డైరెక్టర్



పాండురంగారెడ్డి నాయకులుతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈసందర్భంగా వారు సహకరించిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్ బేగ్, నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, రూప్ చంద్, బొర్ర సురేష్, మాధవరెడ్డి, వరికుప్పలబాబు, సంజీవ, శ్రీశలైం, రవి, నర్సింహ, శంకర్, బాలయ్య, నాగరాజు, సంజీవరెడ్డి, మంజుల మంగమ్మ శవశంకర్, లోకేష్,భాస్కర్,మహేష్, శ్రీహరి, ం.రాజు, ఎం శ్రీశైలం, రాములు, శ్రీరమలు, నర్సింహ, శివరారెడ్డి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

**-బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి - కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా ఎప్పుడు అందుబాటులో ఉంటాం**

శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 16) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి మండలంలోని జన్వాడలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సబితా ఇంద్రారెడ్డి హాజరై, మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రజలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వడంలో విఫలమయ్యారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల అభివృద్ధి కొరకు రైతుబంధు ఇస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిందని అన్నారు. అప్పటి ప్రభుత్వంలో రైతుబంధు ఎకరానికి రూపాయలు 10000 ఇస్తే, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా పేరు మీద రూపాయలు 15000 ఇస్తామని చెప్పి, రూపాయలు 12,000 ఇచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 11సార్లు రైతులకు రైతుబంధు ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడుసార్లు రైతు భరోసా ఇవ్వకుండా, రెండుసార్లు మోసం చేసి ఒకసారి రైతు భరోసా ఇచ్చి రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. అప్పటి ప్రభుత్వంలో 11 సార్లు రైతుబంధు ఇచ్చిన కేసీఆర్ ఎన్నిసార్లు సంబరాలు చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు తక్కువ, సంబరాలు ఎక్కువ అని విమర్శించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు ఉండడంతోనే రేషన్ కార్డులు, రైతు భరోసా డబ్బులు వేస్తున్నారని ఆమె అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు వర్షాలు పడి రైతులు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు కూడా పడడానికి భయపడుతుందని ఆమె అన్నారు. కెసిఆర్ ను విమర్శించకుండా సభలు, సమావేశాలు నిర్వహించని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం లబ్ధిదారులకు డబ్బులు



ఇవ్వకపోవడంతో, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తన ప్రభుత్వంలో డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. శంకర్పల్లిలో త్వరలో పార్టీ కార్యాలయం ప్రారంభించుకోవాలని, పార్టీలో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా అందరూ కలిసికట్టుగా పోరాడాలని ఆమె సూచించారు. గ్రామాలలో ఇప్పటినుంచి ప్రజల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన పనుల గురించి ప్రజలకు వివరించాలని ఆమె తెలిపారు. రాబోయే ఎన్నికల్లో శంకర్పల్లి మండలంలో సర్పంచ్లు, వార్డు సభ్యులు, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎక్కువ సీట్లను టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుచుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు శశిధర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాజు నాయక్, మాణిక్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచ్లు నరసింహారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, నాగేందర్ , నాయకులు పార్శి బాలకృష్ణ, గౌడిచర్ల వెంకటేష్, ఇంద్రసేనారెడ్డి, రమేష్, రాఘవేందర్ రెడ్డి, లింగం ముదిరాజ్, గోపాల్, సామయ్య, మానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**▶▶ ప్రభుత్వమే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి ▶▶ టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ▶▶ ప్రధాన కార్యదర్శి ఇలిటం. బుచ్చన్న ▶▶ ఉపాధ్యక్షులు పి. నర్సింహా యాదవ్**





శంషాబాద్, మేజర్ న్యూస్ (జులై 15) : ఉన్మాద చర్యలకు పాల్పడే శక్తులు మీడియా సంస్థల ప్రతినిధులపైన దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఇలిటం. బుచ్చన్న అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై, క్యూ న్యూస్ కార్యాలయం పైన ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడులు చేసిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి ఇలిటం.బుచ్చన్న, ఉపాధ్యక్షులు పి. నర్సింహ యాదవ్ తో కలిసి బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అవమానపరిచే విధంగా మాట్లాడారని దాడులు చేశారని చెప్పారు. మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా భౌతిక దాడులు చేయడం సరైనది కాదన్నారు. జాగృతి నాయకులు తీన్మార్ మల్లన్నను సిబ్బందిని గాయపరచడంతో పాటు కార్యాలయ ఫర్నిచర్ తుక్కుతుక్కు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల మహా న్యూస్ కార్యాలయం పై బిఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసి బీభత్సం సృష్టించాయన్నారు. ఇలాంటి దాడులు తెలంగాణలో సాధారణ అంశంగా మారిందని తెలిపారు . దాడుల అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని , శాసనమండలి చైర్మన్ తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దాడులు చేయకముందే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెళ్తే బాగుండేదన్నారు .అలా కాకుండా తన అనుచరులను ఉసిగొల్పి దాడులు చేయించడం సరైనది కాదన్నారు. ఆధే విధంగా రంగారెడ్డి జిల్లా షాద్నగర్ వార్త దినపత్రిక ఇంచార్జ్ ఖాజా పాషా వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులపై కొంతమంది కావాలనే దాడులు చేస్తున్నారని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏలాంటి వేతనాలు లేకుండా సమాజం హితం కొరకు పనిచేస్తున్న జర్నలిస్టులపైనే దాడులు చేయడం అవివేకమని, భవిష్యత్తులో జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

సమాజంలో అనేక అవినీతికి అక్రమాలు వెలికితీయడం ప్రజాస్వామ్య విలువలు కాపాడడం మీడియా బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు మీడియా నాలుగో స్తంభమని గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో మీడియా సంస్థల పైన ప్రతినిధుల పైన రాజకీయ పార్టీలు దాడులు చేయడం సర్వసాధారణం అయిపోయిందన్నారు. ఇలాంటి దాడులను ప్రభుత్వం అడ్డుకోవాలన్నారు. సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులను వివిధ సందర్భాల్లో బూతు పదాలను ఉపయోగించి మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ యాస , భాష అంటూ మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా మీడియా ప్రతినిధులు మాట్లాడడం సరి కాదన్నారు. తీన్మార్ మల్లన్న సైతం వార్తలు చదివేటప్పుడు భాష, మహిళల పట్ల తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. మహిళల రాజకీయ అంశాల పైన మాట్లాడేటప్పుడు మీడియా ప్రతినిధులు కూడా కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఇప్పటికైనా మీడియా పైన భౌతిక దాడులకు దిగడం కార్యాలయాలను ధ్వంసం చేయడం మానుకోవాలన్నారు. చిన్న కారణాలు చూపించి మీడియా పైనా , మీడియా ప్రతినిధుల పైనా భౌతిక దాడులు జరుగుతున్నందున రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై హత్యాయత్నం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మీడియా పైన భౌతిక దాడులు దౌర్జన్యాలకు దిగితే భవిష్యత్తులో యూనియన్ల కతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

## ముున్సిపాలిటీలో పార్కు స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 16) :మున్సిపాలిటీ పరిధిలోని పార్కులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కమ్మగూడ జార్జ్ వెంచర్ కాలనీలో పార్కు స్థలంలో అక్రమంగా వేసిన రోడ్డును బుధవారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా కమీషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పార్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని, ఖాళీగా ఉన్న పార్క్ స్థలాలలో ఫెన్సింగ్ నిర్మించి పూల మొక్కలు నాటుతామని ఆయన తెలిపారు.పార్కులను ఆక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ బిక్షపతి, ఏ.ఈ చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ప్రతి ఒక్కరు స్వయంకృషితో ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 16) : మహిళలు ప్రతి ఒక్కరు స్వయం కృషితో ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో జరిగిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కుట్టు మిషన్ల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మైనార్టీ మహిళలకు 203 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.నియోజకవర్గం వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 500 మంది మైనార్టీ మహిళలకు త్వరలో కుట్టు మిషన్లను అందజేస్తామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిరు పేదలకు ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, ఆసరా పింఛన్లు పథకాలను అమలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ అధికారి నవీన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి, నాయకులు శేఖర్ గౌడ్, వంగేటి గోపాల్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 16) : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8,158/- కోట్లు స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని శంషాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే వై. ప్రణయ్, బి. శంకర్ లు మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ప్రభుత్వాలు అన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమపై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన విద్యార్థులకు ఇవ్వాల్సిన 8158 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు. ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు.నేటికి విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల తమ చిత్త శుద్ధి ఉన్నదో అర్థం అవుతుంది అన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పోరాటాలకు పూనుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, చరణ్ అరుణ్ వంశీ, తరంగ్ విప్లవ్, చరణ్ ,ప్రసాద్, కౌశిక్, తనిష్క, తరుణ్ ఉదయ్,శ్రీను, సాయి, హర్ష, సతీష్ వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.